## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:254 | మంగళవారం ఏప్రిల్ 14, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఆ బిల్లు 21వ శతాబ్దంలో

## అతి ముఖ్యమైన నిర్ణయం: ప్రధాని మోదీ



పేజి 2లో

- చారిత్రాత్మక నిర్ణయం: మహిళా రిజర్వేషన్ బిల్లు 21వ శతాబ్దంలో భారత్ తీసుకుంటున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఒకటిగా ప్రధాని అభివర్ణించారు.
- అమలు గడువు: ఈ బిల్లును 2029 నాటికి అమలు చేయాలని, ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో దీనికి సంబంధించి కీలక అడుగులు పడనున్నాయని వెల్లడించారు.
- మహిళా సాధికారత: సామాజిక న్యాయం కేవలం నినాదానికే పరిమితం కాకూడదని, అది పనిసంస్కృతిలో భాగం కావాలని ఆయన ఆకాంక్షించారు.
- ఆస్తి హక్కులు: గతంలో ఆస్తులన్నీ పురుషుల పేరు మీద ఉండేవని, కానీ 'పీఎం ఆవాస్ యోజన' ద్వారా ఇళ్ల రిజిస్ట్రేషన్‌లో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చామని గుర్తుచేశారు.

# అది రాజ్యాంగంపై దాడి

## కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ



మహిళా రిజర్వేషన్ల బిల్లు కంటే నియోజకవర్గాల పునర్విభజనే అత్యంత ముఖ్యమైన అంశమని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఆ పార్టీ పార్లమెంటరీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ అన్నారు. లోక్ సభలో సీట్లు పెంచేందుకు చేపట్టిన పునర్విభజన ప్రక్రియను రాజ్యాంగంపై చేస్తోన్న దాడిగా అభివర్ణించారు. అంతేగాక, ఎన్నికల సమయంలో 'నారీ శక్తి వందనం అధినియమ్' సవరణ బిల్లును తీసుకురావడంపైనా ఆమె అనుమానాలు వ్యక్తం చేశారు. "రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై కేంద్రం తీసుకొచ్చిన కొత్త ప్రతిపాదనలపై చర్చించేందుకు పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక సమావేశం ఏర్పాటు చేయాలి. పేజి 2లో ▶

## శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు

### హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన రామ్మోహన్



శ్రీకాకుళం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా మొదటి రెగ్యులర్ రైలు ప్రారంభమైంది. హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. రూ.35 కోట్లతో శ్రీకాకుళం రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశామని రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల జిల్లా చరిత్రలో తొలిసారిగా శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమైందని తెలిపారు. త్వరలో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పూర్తవుతుందని తెలిపారు. ఇక హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు శ్రీకాకుళం రోడ్ నుంచి ప్రతి సోమవారం, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం అందుబాటులో ఉంటుంది. 2లో..

## దోపిడీ సొమ్ము నుంచి వైకాపా పుట్టింది: ప్రత్తిపాటి



2లో..



# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

## ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది

- పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ
- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు.



2లో▸

## రాష్ట్రపతితో మంత్రి నారా లోకేశ్ భేటీ

దిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు.





## తితిదేకు రూ.1.01 కోట్ల విరాళం

తిరుమల: తితిదేకు ఓ సంస్థ భారీ విరాళాన్ని అందించింది. హైదరాబాద్‌కు చెందిన వర్మ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు సోమవారం రూ.1,01,01,116 విరాళంగా అందించారు. తితిదే శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు ఈ మొత్తాన్ని అందించారు.

# భద్రతపై ప్రత్యేక దృష్టి

## ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు ఉండరాదు

## ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్

నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు.



2లో..

## కేసీఆర్‌కు సీతక్క లీగల్ నోటీసు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు అంశంపై బీఆర్ఎస్ సోషల్ మీడియాలో నిరాధర ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. తన ప్రతిష్ఠను దెబ్బతీశారని చెప్పారు. ఈ వ్యవహారంతో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దుష్ప్రచారానికి కేసీఆర్‌దే బాధ్యత అని పేర్కొన్నారు. 48 గంటల్లో పోస్టులు తొలగించి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

### తండ్రి చనిపోతే సిఎంకోసం పైరవీలు

## మంత్రి అచ్చన్నాయుడు విమర్శలు



2లో..

శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.

# రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 11 జన సముద్రం న్యూస్**

మల్కాజిగిరి పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్--182లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు మరియు డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. 99 రోజుల విజన్ కార్యక్రమంలో భాగంగా మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి ఏసీపీ యాదగిరి రెడ్డి ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. అలాగే యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, సమాజం కలిసి ఈ సమస్యను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ శ్రీను, ఎస్సై సునీల్ తదితరులు పాల్గొని తమ తమ విభాగాల పరిధిలో అవగాహన కల్పించారు.

స్థానిక ప్రజలు, యువత, నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తగలబడుతున్న త్రాగునీటి పైపులు, పట్టించుకోని అధికారులు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 13,2026:**



ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి లక్షలాది రూపాయల విలువగల త్రాగునీటి పైపులు కాలిపోతున్నాయి, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాళ్లవాగు వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న త్రాగునీటి పైపులను అధికారులు పట్టించుకోకపోవడంతో, అగ్నికి ఆహుతి అవుతున్నాయి, వెంటనే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించి వాటిని సురక్షితమైన ప్రదేశానికి తరలించాలని, ప్రజాధనం విషయంలో నిర్లక్ష్యం వివరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు

# తర్జుమాలే ఉద్యమంగా!

పదిహేడేళ్ళ కుర్రాడు. చేతిలో చిన్న పుస్తకం. మైదానం. "లేచిపోయినానని ఎవరన్నా అంటే నా మనసుకెంతో కష్టంగా వుంటుంది". తొలి వాక్యమే కలవరపరచింది. నవల చదవడం పూర్తయింది. కకావికలైపోయాడా కుర్రాడు. ఎవడీ చలం? కష్టపడి ఇరవై రూపాయలు సంపాదించాడు. టికెట్ 16 రూపాయలు. మద్రాసు రైలెక్కాడు. వెతుక్కుంటూ తిరువణ్ణామలై చేరుకున్నాడు. కుర్చీలో కూర్చుని వున్నాడు గుడిపాటి వెంకటచలం. చిరునవ్వుతో పలకరింపు. నర్తకి, ఆ అపరిచితుడికి టవల్ యిచ్చి, స్నానం చేసి రండి అంది. పొద్దున మిగిలిన మూడు ఇడ్లీలూ పెట్టింది. నాలుగైదు రోజులు అక్కడే, చలం సమక్షంలోనే వుండిపోయాడు. తిరిగి వెళ్ళడానికి డబ్బుల్లేవు. చలమే తిప్పలు పడి టికెట్ డబ్బులు యిచ్చి పంపించాడు. హైదరాబాద్ వచ్చి 'శశిరేఖ', 'జీవితాదర్శం', 'అరుణ', 'హంపీకన్యలు'... వరసబెట్టి చదివాడు. ముక్తవరం పార్థసారథి పుట్టాడు.

జీవితాదర్శం అంటే శాంతి అని 65 సంవత్సరాల క్రితమే డిస్కవర్ చేశాడు. చదువు వినా మరో మార్గం లేదనీ తెలుసుకున్నాడు. చలం 'యోగ్యతాపత్రం' పరిచిన వెలుతురు దారిలో నడక మొదలెట్టాడు. చలం తన చేతికి యిచ్చిన 'గీతాంజలి'ని శ్రద్ధగా చదువుకున్నాడు. గురుదేవుని నుంచి గురజాడ దాకా ప్రయాణం -- ఒక ఉద్వేగంతో మొదలయింది. కన్యాశుల్కం నుంచి కారల్ మార్క్స్ దాకా కాలి నడక. టాల్‌స్టాయ్ 'ఆనా కెరినినా' ఒక కుదుపు కుదిపింది. సెర్వాంటిస్ 'డాన్ కిహోటే' అల్లకల్లోలం చేసింది. చెహోవ్ పిలిచాడు. గోగోల్ కన్నీళ్ళతో కబుర్లు చెప్పాడు. అటు ఉత్తేజపరిచిన భారతీయ సాహిత్యం, ఇటు సప్తసముద్రాలూ దాటించిన ఇంగ్లీషు లిటరేచర్ జ్ఞానానికి ద్వారాలను బార్లా తెరిచాయి. రాయాల్సిన సమయం ఆసన్నమైందని చిన్న వయసులోనే తెలిసొచ్చింది. ముక్తవరం పార్థసారథి మొదటి కథ 'స్వయంకృతాపరాధం' 1959లో గోల్కొండ పత్రికలో వచ్చింది. నాటి నుంచి 2020 సంవత్సరం దాకా ఆయన రాస్తూనే వున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఉద్యోగం చేస్తూ, ఇద్దరు కొడుకుల్ని చదివిస్తూ, భార్య వసంతతో కలిసి కుటుంబ బాధ్యత మోస్తూ అరవై సంవత్సరాలు రాస్తూ, అనువాదాలు చేస్తూ వుండడం ఒక అరుదైన ఫీట్. పది నవలలు రాశారు. ఆయన మాగ్నం ఓపస్ 'శూన్యం'. పార్థసారథికి బాగా నచ్చిన నవల కూడా అదే. బతుకులోని వేదననీ, విషాదాన్నీ, కన్నీటినీ, వోటమినీ దిగులు అక్షరాలుగా మన ముందు పరవడంలో స్పెషలిస్టు. ఆయన 'రంగుల వల' నాకు చాలా ఇష్టమైన నవల అన్నారు డాక్టర్ జంపాల చౌదరి. "నా 'రంగుల వల' థీమ్ ఫ్యామిలీ, అన్‌హేపీనెస్... అది నా పర్మినెంట్ థీమ్" అన్నారు ముక్తవరం.

చలం అప్పుడెప్పుడో వరవరరావుకి రాసిన వుత్తరంలో, వీలైతే పార్థసారథి అనే కుర్రాణ్ణి కలవరాదూ అని కోరారు. 'శూన్యం' నవలకి రాసిన ముందుమాటలో "పార్థసారథి నాకు చలం యిచ్చిన మిత్రుడు" అన్నారు వరవరరావు. ముక్తవరం చనిపోయారని తెలిశాక, వరవరరావు రాసిన వ్యాసంలో, "ఆయన పుస్తకాల చదువు దాహం, ఆ చదివింది నలుగురికీ చెప్పాలనీ, రాయాలనీ వెంటాడిన తపన, ఆయన దగ్గరికి ఎప్పుడూ పోవాలనే స్నేహాన్ని నిలబెట్టింది," అన్నారు. 'కించిద్విషాదం', 'మనసులోని చలి', 'పర్‌ఫెక్ట్--27', 'నువ్వూ నేనూ చిన్నారావు' ముక్తవరం రాసిన మంచి నవలలు. మానసిక సంఘర్షణ అనే అంతర్లోకపు కల్లోలానికి అక్షరరూపం ఇవ్వడం చేతనైనవాడు. ౡాఅఇఅవ్ఎ తీఅసఎశ్రీవస శ్రీఅటవ అం ఖ ఎబతీంవ... ధూళి ఆకాశానికి ఎగిరినా విలువ పెరగదు. జ్ఞానం లేని యాత్రికుడు రెక్కలు లేని పక్షి అని తొలినాళ్ళలోనే గ్రహించిన పార్థసారథి కథలు 'మిణుగురులు' చదివి తీరాలి. నవలలూ కథలే కాకుండా, ప్రపంచ సాహిత్యంలో బాగా నచ్చిన వాటినీ, అందరూ చదవాల్సిన వాటినీ తెలుగులోకి తెచ్చారు ఒక కఠోరమైన క్రమశిక్షణతో! అంతర్జాతీయ రచనల్లో అత్యుత్తమ కథగా తరతరాల పాఠకుల ప్రశంసలు అందుకున్న టాల్‌స్టాయ్ 'డెత్ ఆఫ్ ఇవాన్ ఇలిచ్'ని 'మరణోపనిషత్' పేరుతో తర్జుమా చేశారు. 'వార్ అండ్ పీస్' కంటే 'ఆనా కెరినినా' అంటే ఆయనకి ప్రేమ. "రచయితలందరూ నోబెల్ ప్రైజ్ అందుకోవడమే ఒక శిఖరారోహణ అనుకుంటారు.

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

మొదటిపేజీ తరువాయి

సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మంత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు..పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ పక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది,దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి.. పన్నులు కట్టడం, దిల్లీకి వెళ్లి సలాం కొట్టడం అన్నట్లుగా ఉంది. దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి. దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా

పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలంటే బిజెపికి చిన్నచూపు

**15మంది బిజెపి అధ్యక్షులు మారినా..మహిళలకు చోటేది**

**ముఖ్య పదవుల్లో కూడా మహిళలకు చోటివ్వని బిజెపి**

**కాంగ్రెస్‌లో ఇందిర, సోనియాలు అధ్యక్షులుగా పనిచేశారు**

**బండి సంజయ్ విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలి**

**మీడియా సమవేశంలో సిఎం రేవంత్ రెడ్డి చురకలు**

సీట్ల పునర్విభజనలో పర్సంటేజీలు కాదు నెంబర్ ముఖ్యం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో నెంబర్ ముఖ్యం అంటూ.. వాజపేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పడిపోయిందని గుర్తు చేశారు. నెంబర్ లేకుండా రాజకీయాల్లో ఎవరూ ఎవరితోనూ చర్చలు చేయరని అన్నారు. ఇకపోతే ఇప్పటివరకు15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగింది.. కాని ఇప్పటివరకు భారతీయజనతా పార్టీ అధ్యక్షురాలి గా ఒక్క మహిళ నియామకంజరగలేదని సిఎం రేవంత్ చురకలంటించారు. బీజేపీకి మహిళ పట్లగౌరవం, చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా.. అని ప్రశ్నించారు. బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలుదక్షణాది రాష్టాల్లోని ఎస్సీ,ఎస్టీ, మహిళలకు వ్యతిరేకం.. అన్నారు. మా ఎంపీలు తెలంగాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజన పైన కూడా పోరాడుతారని సిఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం అని అన్నారు. పార్లమెంట్ లో బిల్లును ఎలా ఆమోదిస్తారోచూస్తాం.. 60యేళ్లలోమహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది..46యేళ్లలో ఒక్క మహిళను పార్టీ అధ్యక్షురాలిని బీజేపీచేయలేదు.. జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్పదవి కూడా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్న చూపు చూడటమే బీజేపీలక్షణం.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహిళలను చూస్తున్నారు..స్వాతంత్యం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లుకల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ దే.. అన్నారు.

యాభై శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ ఇంటి ముందు బంట్రోతు లుగానిలబడాల్సివస్తుంది.. వాళ్ల అవసరం ఇక ముందు ఉండదన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు కుదీనిపైన లేఖ రాస్తానని సిఎం రేవంత్ అన్నారు. గతంలోనియోజకవర్గాలపునర్విభజన మూడు సార్లు జరిగింది.. 1967 లో 520సీట్లకు పెంచారు,1976 లో 542సీట్లకుపెంచారు..తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింది.. 2001 లో వాజ్ పేయి పునర్విభజన పైన చట్టసవరణ చేశారు. దాని వల్ల 2009 లో తెలంగాణకు17 ఎంపీ సీట్లు , ఆంధ్రాకు25 ఎంపీ సీట్లు వచ్చాయి...తెలంగాణ కు 119 అసెంబ్లీ సీట్లు, ఏపీకి175శాసన సభ సీట్లు పెరిగాయి.. స్థూల ఉత్పత్తిలోఅత్యధికంగాభాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్టాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభాప్రాతిపాదికన సీట్లు లేవు.. 100 శాతం జనాభాప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారని సిఎం గుర్తు చేశారు.

# ఆ బిల్లు 21వ శతాబ్దంలో

## అతి ముఖ్యమైన నిర్ణయం: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

భారత సరికొత్త చరిత్ర లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈ 21వ శతాబ్దంలో అతి పెద్ద నిర్ణయాల్లో ఒకదానిని భారత్ తీసుకోబోతోందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు (ఔశీఎవఅం =వంవతీజ్ఞ్‌అశీఅ దీఅశ్రీశ్రీ)ను ఉద్దేశించి సోమవారం దిల్లీలో నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

"భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారు. మహిళల రిజర్వేషన్ల బిల్లు అత్యావశ్యకం. సుదీర్ఘ కాలం తర్వాత ఈ బిల్లు వస్తోంది. ప్రతి పార్టీ దీన్ని ముందుకు తీసుకెళ్లాలి. 2029లోగా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి. ఈ నిర్ణయం మహిళా శక్తి, గౌరవానికి అంకితం. దేశ పార్లమెంట్ ఒక కొత్త చరిత్రను సృష్టించేందుకు దగ్గర్లో ఉంది. సమానత్వంతో కూడిన భారతదేశానికి ఇదొక తీర్మానం. ఇక్కడ సామాజిక న్యాయం నినాదానికే పరిమితం కాదు. అది మన పనిసంస్కృతిలో ఒక భాగం. రాష్ట్ర శాసనసభల నుంచి దేశ పార్లమెంట్ వరకు దశాబ్దాల నిరీక్షణకు తెరదించే సమయం ఆసన్నమైంది. ఆ సమయం ఏప్రిల్ 16, 17, 18" అని మోదీ వెల్లడించారు.

"గతంలో ఇళ్లు పురుషుల పేర్ల మీదే ఉండేవి. భూమి, దుకాణం, కారు.. ఇలా ఏది చూసుకున్నా మగవాళ్ల పేరుమీదే ఉండేవి. అదంతా సహజమనే భావన ఉండేది. మేం పీఎం ఆవాస్ యోజన తీసుకువచ్చాం. దానికింద మహిళ పేరు మీదే ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు మేం ప్రాధాన్యం ఇచ్చాం" అని అన్నారు. ఇలా మహిళా సాధికారత కోసం తీసుకువచ్చిన పథకాల గురించి ప్రస్తావించారు. తాను కుటుంబ జీవితాన్ని జీవించకపోయినా.. ఆ వ్యవహారాలపై అవగాహన ఉందని ప్రధాని సరదాగా వ్యాఖ్యానించారు.

# అది రాజ్యాంగంపై దాడి

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రతిపాదన గురించి ప్రతిపక్షం ఒకసారి కాదు ఇప్పటికే మూడు సార్లు కేంద్రానికి లేఖ రాసింది. అయినా అందరికీ ఉపయోగపడే ఈ అభ్యర్థనను ప్రధాని తిరస్కరించారు. దానికి బదులుగా ప్రధానమంత్రి సంపాదకీయాలు రాయడం, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తులు చేయడం, ఇతర సమావేశాలు నిర్వహించడం వంటివి చేస్తున్నారు. నిర్ణయాలు తీసుకునే విషయంలో 'నా మాటే నెగ్గాలి' అన్నట్టు ప్రధాని వ్యవహరించడం విచారకరం. రాజకీయ లబ్ధి కోసమే ఎన్నికల వేళ ఈ అంశాలపై కేంద్రం పార్లమెంట్‌లో చర్చ చేపట్టాలని చూస్తోంది" అంటూ సోనియా గాంధీ విమర్శలు గుప్పించారు.

రాజ్యాంగాన్ని నాశనం చేయడమే భాజపా లక్ష్యం

"లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళా ఎంపీలకు 33 శాతం సీట్లు కేటాయించాలనే ఆలోచనను ప్రతిపక్షం వ్యతిరేకించడం లేదు. 2027 జనాభా లెక్కలకు ముందు జరిగే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను మాత్రమే వ్యతిరేకిస్తున్నాం. అస్పష్టంగా అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయడం మంచి పద్ధతి కాదు. 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లును ఏప్రిల్ 16 నుంచి 18 వరకు జరిగే ప్రత్యేక సమావేశానికి బదులుగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశంలోనే తీసుకురావాలి" అని సోనియా గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు

మొదటిపేజీ తరువాయి

గతంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని శ్రీకాకుళం నుంచి తిరుపతికి రైలు నడపాలని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరారు. వెంటనే స్పందించిన రైల్వేమంత్రి ఈ ప్రతిపాదనలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రెగ్యులర్ రైలును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈక్రమంలో తాజాగా శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి తిరుపతికి రైలు నంబర్ 17439/40 హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. ఈ హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం సాయంత్రం తిరుపతి నుంచి బయల్దేరుతుంది.. అలాగే ప్రతి సోమవారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరుతుంది.

# దోపిడీ సొమ్ము నుంచి వైకాపా పుట్టింది: ప్రత్తిపాటి

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అభివృద్ధి, సంక్షేమానికి తెదేపా మార్గదర్శిగా నిలిచిందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దోపిడీ సొమ్ము నుంచి వైకాపా పుట్టిందని ఆక్షేపించారు. అవినీతి చేసేందుకే జగన్ సీఎం అయ్యారని విమర్శించారు. తెదేపా సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. అవినీతిపరుడైన జగన్‌తో చంద్రబాబు పోరాడాల్సి రావడం బాధాకరమన్నారు. రాజధాని అవసరం లేదనే నాయకుడు కూడా ప్రజలకు అవసరం లేదన్నారు.

# శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

మొదటిపేజీ తరువాయి

జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించుకున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై

అబద్ధాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే గతి పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# భద్రతపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్‌ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్‌ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

## ట్రాఫిక్ నియమాలే ప్రాణ రక్షణకు మార్గం -- పోలీసుల అవగాహన కార్యక్రమం

- ప్రాణం అమూల్యం ప్రాణాన్ని రక్షించుకోండి -- హెల్మెట్ ధరించండి
- డ్రంక్ అండ్ డ్రైవ్‌కు చెక్ -- సురక్షిత ప్రయాణానికి పోలీసుల మనవి
- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ పిలుపు
- పాల్గొన్న డీసీపీ దార కవిత,ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి
- ఎల్కతుర్తి సి ఐ పులి రమేష్, ఎస్ ఐ ఏ.ప్రవీణ్ కుమార్





**ఎల్కతుర్తి ఏప్రిల్ 13(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హాజరయ్యారు. గ్రామ ప్రజలు కోలాట బృందంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, తీవ్రమైన ఎండలో కూడా హృదయ పూర్వకంగా స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్షేమంగా వెళ్లి తిరిగి రండి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించడం అని పేర్కొన్నారు.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.గ్రామంలో సుమారు 200 వాహనాలు ఉండగా, 150 మంది హెల్మెట్ ఉపయోగించడం శుభపరిణామమని, మిగతా వారూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. త్వరలో మళ్లీ గ్రామాన్ని సందర్శిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీ దార కవిత మాట్లాడుతూ, హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో హెల్మెట్ లేకుండా ప్రయాణించరాదని తీర్మానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఒక ప్రాణ నష్టం కుటుంబాన్ని ఎంతగా దెబ్బతీస్తుందో గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ప్రయాణం సురక్షితంగా పూర్తి కావాలని, ఇతరులకు హాని కలగకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.గ్రామంలో తీసుకున్న హెల్మెట్ తప్పనిసరి నిర్ణయం ఆదర్శంగా నిలుస్తుందని, హెల్మెట్ లేని వారిని గ్రామంలోకి అనుమతించకూడదన్న తీర్మానం ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్, ఎస్హెచ్ఓ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, గ్రామ సర్పంచ్ రజితతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవిత అంశాలపై వ్యాసరచన పోటీలు

- సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్



**జన సముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 13 : (కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల (బీసీ కాలనీ ) లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి పురస్కరించుకొని సోమవారం పాఠశాలలో వ్యాసరచన, చిత్రపటాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ , రిటైర్ పోస్టల్ ఉద్యోగి ఎలసాని దర్గా రెడ్డి లు తమ సందేశాన్ని అందించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అవార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి డా,వేల్పుల శంకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుంది. అంబేద్కర్ వీధి దీపాల వెలుతురు క్రింద చదువుకు న్న గొప్ప నాయకుడు,అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి కుల మత వర్గాలతో సంబంధం లేకుండా దేశంలోని అందరికి అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలని కృషిచేసి ప్రపంచం అబ్బురపడే విధంగా భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మన భారత దేశానికి గర్వ కారకుడు అయ్యారని అన్ని వర్గాల మనిషిగా పేరొందారని శంకర్ కొనియాడారు. అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు... భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ పుట్టిన రోజున ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం ఆయన ఆశయాలు ఆచరించి అన్ని వర్గాల ప్రజాలము కలసి మెలిసి ఉండడమే ఆయనకు నిజమైన నివాళి అని శంకర్ అన్నారు. ఆయన లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దర్శనాల నారాయణ ఎస్ గీత కే శోభ వి తిరుమల రాచూరి మల్లేష్ నరాల సత్తయ్య పొన్నాల రవి తలారి బాబుపొన్నాల మోహన్ పొన్నాల విజయ్ కుమార్ బి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాకు తరలిరావాలని కరపత్రాల విడుదల



**జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 13: ( కోహెడ ప్రసాదరావు)**
రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా రెడ్డి జె ఎ సి ఆధ్వర్యంలో ఈ నెల ఏప్రిల్ 21 మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే చలో కలెక్టర్ ట్ ధర్నా కార్యక్రమానికి తరలి రావాలని కోరుతూ సోమవారం రోజున ఆ సంఘం ప్రతినిధులు కరపత్రం విడుదల చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం సి సి పల్లె, శ్రీరాములు పల్లి నార్ల పల్లి గొట్లమిట్ట తీగులగుంట పల్లె , వింజ పల్లి గ్రామాలల్లో కరపత్రం విడుదల చేయడం జరిగిందిరెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ .రెడ్డి జె ఎ సి ఆధ్వర్యంలో ఏప్రిల్ 21 తేదిన జరిగే చలో కలెక్టర్ ట్ ధర్నా కార్యక్రమానికి రెడ్డి కుటుంబాలు తరలి రావాలని కార్యక్రమానికి హాజరైన సిద్దిపేట జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు అయిలనేని మల్లికార్జున్ రెడ్డి వెల్లడించారు.రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుంటే ప్రభుత్వం పై పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డిలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా రెడ్డి జె ఎ సి అధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడు తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, కానీ ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలల్లో రెడ్డిలకు ఇచ్చిన హామీలు నిలపెట్టుకోలేదని, ఇప్పుడు ఉన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షం లో ఉన్నప్పుడు తమ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేద రెడ్డి కుటుంబాలను ఆదుకుంటమని రెడ్డి సంఘాల బహిరంగ సభ ల్లో హామీ ఇచ్చారు వారన్నారు. అధికారం లోకి తరువాత రెడ్డిలకు ఇచ్చిన మాటనే మరిచిపోయినారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర లోని అనేక మంది రెడ్డి లు ఓట్లు వేసి గెలిపించినారని అన్నారు. ప్రభుత్వం కనీసం ఇప్పటి కైన రెడ్డి లకు ఇచ్చిన మాటను నిలపెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తిరిగి మాట నిలబెట్టుకోలేక పోతే రానున్న రోజుల్లో రెడ్డి జె ఎ సి పక్షాన ప్రభుత్వం పై పోరాటానికి దిగుతమని హెచ్చరించారు. ఏప్రిల్ 21 మంగళవారం రోజున జరుగనున్న చలో కలెక్టర్ ట్ ధర్నా కార్యక్రమానికి జిల్లా లోని రెడ్డి కుటుంబాలు తరలి రావాలని కోరుతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా రెడ్డి జె ఎ సి అధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామంచ రాంచంద్రరెడ్డి అయిలేని గాల్ రెడ్డి గూడ పద్మా రెడ్డి మండల రెడ్డి సంఘ నాయకులు తూటి చంద్రా రెడ్డి బీమ్ రెడ్డి రాజీ రెడ్డి మాధవరెడ్డి సంజీవరెడ్డి శేఖర్ రెడ్డి రవీందర్ రెడ్డి డాకూరి లింగా రెడ్డి మహేందర్ రెడ్డి సహదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట అభివృద్ధిపై మంత్రి తుమ్మల తో ఎమ్మెల్యే,మున్సిపల్ వైస్ చైర్మన్ తో ప్రజ ప్రతినిధులతో భేటీ



**జనసముద్రం న్యూస్.**
దమ్మపేట మండలం గండగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ , సహకార, మార్కెటింగ్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వారి నివాసంలో సోమవారం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇటీవల అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన చైర్మన్ వైస్ చైర్ పర్సన్లు మరియు కౌన్సిలర్లను మంత్రివర్యులుకు పరిచయం చేశారు. మంత్రివర్యులు మాట్లాడుతూ అశ్వరావుపేట ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉండడంతో మన రాష్ట్రానికి ఇది ముఖద్వారం అని ఏపీ వైపు నుండి వచ్చేవారు తెలంగాణలోకి ప్రవేశించగానే అశ్వరావుపేట పట్టణం ఎంతో ఆహ్లాదకరంగా అందంగా కనిపించేలా సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. రాష్ట్రాల్లోని మున్సిపాలిటీలకు ఆదర్శంగా అశ్వరావుపేట ముందుండాలని మంత్రి స్పష్టం చేశారు. అలాగే చైర్మన్,వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు వార్డుల వారీగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ మున్సిపల్ కమిషనర్ తో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ జూపల్లి రమేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ, తుమ్మ రాంబాబు, తాడేపల్లి రవి, కాసాని పద్మ శేఖర్, తిరుమల శెట్టి వెంకన్న బాబు, చిన్నంశెట్టి శ్రీను, మోర్ల వెంకన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులు



**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, జానసముద్రం న్యూస్, ఏప్రిల్ 13, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా.**
పెద్దవీడు గ్రామపంచాయతీ లోని ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ చక్కటి రాజా సులోచన (దేవేందర్ రెడ్డి) వార్డు సభ్యులు బొప్పి ప్రవీణ్, బండోని పవన్ గౌడ్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించడంతో పాటు, పిల్లలతో కాసేపు సరదాగా గడిపి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.నాణ్యత పరిశీలన: విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నం, కూరల రుచి మరియు నాణ్యతను ప్రజా ప్రతినిధులు స్వయంగా రుచి చూసి పరిశీలించారు. ఇలా ప్రజా ప్రతినిధులు పిల్లలతో కలిసి కూర్చోవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, పాఠశాల వాతావరణం మరింత ఉత్సాహంగా ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. భోజనం అనంతరం పాఠశాలలోని ఇతర మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయులతో సర్పంచ్ చర్చించారు.ఈ సందర్భంగా గ్రామం లోని పెద్దలు బండోని జగదీశ్వర్ గౌడ్,ఖమ్మంబాయి రవి, బొప్పి రాఘవేందర్,కె కిషన్ నాయక్, కె శ్రీకాంత నాయక్, పంచాయతి కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, ఆయమ్మ, ఈ కార్యక్రమం పాల్గొన్నారు

## బీఆర్ఎస్ కో ఆప్షన్ సభ్యుల నామినేషన్ దాఖలు



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం నాడు బీఆర్ఎస్ పార్టీ తరపున కో ఆప్షన్ సభ్యులుగా నామినేషన్ దాఖలు చేయటం జరిగింది.నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ పాపిశెట్టి రాము హాజరై కమీషనర్ శంకర్ నాయక్ కు సభ్యులుగా సయ్యద్ ఖలీల్, జంతుక అల్లాజీ, కమటం రాధమ్మ, అస్మత్ బేగం,అభ్యర్థుల తరపున నామినేషన్ పత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వెలువడిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకున్న నాటకీయ పరిణామాలు చోటు చేసుకోవటంతో చైర్మన్ పీఠాన్ని కోల్పోయారు.దీంతో మెజార్టీ కౌన్సిలర్ సభ్యులు ఉండటంతో అధిక కో ఆప్షన్ స్థానాలు కైవసం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఎనుమల్ల రమేష్, అంజయ్య యాదవ్,నాగిళ్ళ జగన్, ఎంగళి భాగ్యమ్మ,కాలె యశోదమ్మ,పుల్లారెడ్డి అనూష,నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్,ఎంగళి రఘు,వెంకటయ్య,సైదులు గౌడ్, పబ్బు పరమేష్,విక్రమ్,శ్రీశైలం,జహంగీర్,శ్రీధర్,అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్య ఫలితాల్లో కోహెడ కళాశాల విద్యార్థుల ముందంజ







-- అభినందిస్తున్న పలువురు విద్యావేత్తలు

**జన సముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 13: ( కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ కళాశాల విద్యార్థులు 2026 మార్చి నెల ఫలితాల్లో ముందంజలో ఉండడం పట్ల పలువురు విద్యావేత్తలు అభినందిస్తున్నారు.ప్రథమ సంవత్సరంలో 68.5%తో జిల్లాలో ద్వితీయ స్థానంతో, అలాగే ద్వితీయ సంవత్సరంలో 75% ఉత్తీర్ణతతో జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఇట్టవేణి ప్రదీప్ కుమార్ సిఇసి గ్రూప్ లో 500 కు గాను 490 మార్కులు సాధించాడు. ఎంపీసీలో యు. అభిరామ్ 470 కి 426 మార్కులు సాధించాడు. బైపిసి గ్రూపులోఎండి షిరిన్ 418/440,ఎండి తాజ్మీన్ 416/440 సాధించారు.
ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ లో టి.సాయి సింధు 941/1000 మార్కులు, తాళ్లపల్లి లక్ష్మీప్రసన్న 939/1000 మార్కులు, వెల్దండ శిరీష 951/1000 మార్కులు, సీఈసీ లో డీ.ప్రణీత్ 648/1000 మార్కులు సాధించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ కలకోండ రవీందర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కోతి యాదగిరి ,రాజమౌళి,రాజేశ్వర్ రెడ్డి,సీతారామయ్య, నరేష్,అశోక్ లు పాల్గొన్నారు.

## మాదిగలపై మరోసారి దాడి

- షాబాద్ మండలం ఎట్లా ఎర్రవల్లిలో ఉద్రిక్తత



**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, జానసముద్రం న్యూస్, ఏప్రిల్ 13, రంగారెడ్డి జిల్లా.**
ఘటన: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం ఎట్లా ఎర్రవల్లి గ్రామంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారిపై గ్రామ పెద్దలు, పీసరి సురేందర్ రెడ్డి దాడికి పాల్పడ్డారు.నేపథ్యం: మాదిగలకు కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో వాగ్వివాదం జరుగుతుండగా ఈ ఘర్షణ చోటుచేసుకుంది.దాడి వివరాలు: చర్చ జరుగుతున్న సమయంలోనే గ్రామ పెద్ద, సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి మొదటగా చేయి చేసుకున్నారని బాధితులు తెలిపారు. అనంతరం గ్రామలోని మరికొందరు రెడ్డి సామాజిక వర్గీయులు, బీసీలు మరియు ముస్లింలు కలిసి దాడికి దిగారు.పాత కక్షలు: గతంలో కూడా హనుమాన్ దేవాలయంలోకి రానివ్వకుండా వీరిపై దాడి జరిగినట్లు బాధితులు పేర్కొంటున్నారు.పోలీసు ఫిర్యాదు: ఈ దాడి ఘటనపై బాధితులు షాబాద్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## వికలాంగులకు అండా కాంగ్రెస్ పార్టీ

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్ మున్సిపాలిటీ మండల కేంద్రంలో వికలాంగులకు స్కూటీలు, మరియు అంగన్వాడీ టీచర్లకు,ఫోన్ల పంపిణీ, కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్, మూత్తి నేని వీరయ్య గారు, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, గూడూరు భాస్కర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కలపాలని డిమాండ్ చేస్తూ భద్రాచలంలో నిర్వహిస్తున్న సమరభేరి కార్యక్రమంలో పాల్గొనటానికి జిల్లాకు విచ్చేసిన రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం పాల్వంచ నవభారత్ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ పుష్పగుచ్ఛం అందజేసి ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై స్వల్పంగా చర్చించారు.

# ప్రతి ఒక్కరు రహదారి భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**•మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 13, 2026:





వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అరవై అలైవ్ కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, మంచిర్యాల ఏ సి పి ప్రకాష్, జిల్లా రవాణా అధికారి, హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కొరకు రహదారులు నిర్మించిందని, ఈ క్రమంలో రహదారులపై కేజ్ వీల్స్ నడపకూడదని, నిబంధనలు ఉల్లంఘించి రహదారులకు దెబ్బతినేలా వాహనాలు నడిపినట్లైతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా, సక్రమంగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయకూడదని, వాహనాలు నడిపే సమయంలో ఎట్టి పరిస్థితులలో మొబైల్ వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. గ్రామ సభలలో రహదారి భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామంలో వాహనాల వేగాన్ని నియంత్రించేలా ప్రమాద ప్రాంతాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలోని అంతర్గత రహదారులపై వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య నిర్వహణలో భాగంగా రహదారులను శుభ్రంగా ఉంచేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# ఇంటర్ ప్రదమ ఫలితాలలో మండల టాపర్ గా శివాని..

దామరచర్ల మండలం.ఏప్రిల్ 13.(జనసముద్రం న్యూస్):



ఇంటర్మీడియట్ ప్రధమ పరీక్షా ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి శివాని మండల టాపర్ గా నిలిచారు,మొదటి సంవత్సరం ఎంపిసిలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించారు,శివాని గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో 550 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు,ప్రస్తుతం శివాని నల్లగొండ గౌతమి జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నారు,మంచి ఫలితం సాధించినందుకు గాను ఆమెను కాలేజీ యాజమాన్యంతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు,గ్రామస్తులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో 100% ఉత్తీర్ణ సాధించిన టి టి డబ్ల్యూ ఆర్ జె సి విద్యార్థులు ప్రతిభ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 13




మహబూబాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలు వెల్లడించడం జరిగింది. టి జి టి డబ్ల్యు యు ఆర్ జె సి జి మహబూబాబాద్ కళాశాలలో యాభై ఆరు మంది విద్యార్థినులు పరీక్షకు హాజరయ్యారు. యాభై ఆరు మంది విద్యార్థినులు పాస్ అయినారు మరియు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. బీపీసీ గ్రూప్లో లునవత్ కీర్తి అనే అమ్మాయి 960/1000 మార్కులు టి.అంజలి 950/1000 టాపర్ గా నిలిచారు.ఎంపీసీ గ్రూప్లో డి . భానుప్రియ అమ్మాయి 942/1000 మార్కులు సాధించడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో పద్నాలుగు మంది విద్యార్థినులు తొమ్మిది వందల పై మార్కులు సాధించడం జరిగింది. ఈ ఫలితాలపై ఆర్ సి ఓ రత్నకుమారి,కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్రమ్మ విద్యార్థులను, మరియు కళాశాల సిబ్బందిని అభినందించారు.

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 13, 2026:





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం సంతోష్ తమ కుటుంబానికి తాతల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై విచారించి అట్టి పట్టాను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం పోతపల్లి (అంకతపల్లి) గ్రామానికి చెందిన ఆపు నూరి రాయలింగు తనకు గ్రామ శివారులో గల భూమి రికార్డులలో పొరపాటు నమోదయిందని, సవరించి పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాజీపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన మెంద్రపు లక్ష్మి తన భర్తకు చెందిన భూమిని ఆయన మరణించిన తర్వాత తన భర్త తమ్ముడు అక్రమంగా పట్టా చేసుకొని ప్రభుత్వ లబ్ధి పొందుతున్నారని, ఈ విషయమై విచారించి తనకు రావలసిన వాటాను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మాజీ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్ ఖాన్ తన దరఖాస్తులో బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ స్థలం కబ్జా విషయంలో హైకోర్టు డిస్పోస్ ఆర్డర్ అమలు పరచాలని కోరారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన అయిత రామ్ రెడ్డి పత్తి సాగు చేసుకుంటున్న తనకు చెందిన భూమి నూతన రికార్డు పుస్తకంలో నమోదు కాలేదని, నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండల కేంద్రానికి చెందిన పిల్లల మంత్రి సంధ్య తాను వికలాంగురాలు, వితంతువును అని తనకు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమరి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన చాట్ల సుగుణ తనకు వంశపారంపర్యంగా వస్తున్న భూమిలో సంవత్సరం క్రితం ఇల్లు నిర్మించుకున్నానని, ఈ ఇంటికి నెంబర్, ఎన్.ఓ.సి. ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పల్లె మల్లేష్ ఉట్నూర్ ట్రైబల్ కోర్టులో కేసు కొనసాగుతున్న భూమికి సంబంధించి జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు అందాయని, అందిన ప్రతి దరఖాస్తుల క్షేత్రస్థాయిలో పరిశీలించి సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఫలాలను పరిరక్షించుకోవాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 13





మహబూబాబాద్ జిల్లా లో స్వతంత్ర భారతావణికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఎందరో పెద్దలు అందించిన రాజ్యాంగ ఫలాలను రక్షించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ న్యాయ సహాయన్యాయవాది పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ బాలల సంరక్షణాలయంలో రాజ్యాంగ హక్కులు మరియు విధులపై అవగాహన కల్పించారు. భారతదేశంలో తయారయ్యే ప్రతి చట్టము రాజ్యాంగానికి అనుగుణంగా ఉండవలసిందేనని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ హక్కుల కోసం పోరాడటం తో పాటు తమ విధులను కూడా సక్రమంగా నిర్వహించాలని అన్నారు. సంక్షేమ రాజ్యమైన భారత దేశంలో సాంఘిక ఆర్థిక ఇతర వివక్షతలకు గురి అయిన వారికి న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. ఉచిత న్యాయ సహాయానికై టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను వినియోగించుకోవచ్చు అన్నారు. కార్యక్రమం లో శరణాలయ ఇన్చార్జ్ లోకేష్ పాల్గొన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి,

**•జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 13, 2026:





జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళీ కేరి, మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరు కాగా, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. మంచి ర్యాల జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నగర్‌లో డ్రైనేజీ సమస్యపై పరిశీలన





మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 13

మైనంపల్లి హనుమంత రావు వారి ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్‌లోని పూజా జ్యువెలరీ పక్క వీధిలో ఉన్న డ్రైనేజీ పైప్‌లైన్ సమస్యపై ఈరోజు ఉదయం స్థానిక నాయకులు పరిశీలన చేపట్టారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు పాల్గొని సమస్యను సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులందరికీ 185 డివిజన్ అధ్యక్షులు పిట్టల నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం అందరి సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో వినాయక నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## భద్రాచలం సమరభేరి సభలో ఎంపీ రేణుకా చౌదరిని కలిసిన బట్టా విజయ్ గాంధీ.

**•ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలనే డిమాండ్‌కు మద్దతు.**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం వేదికగా నిర్వహించిన సమరభేరి సభ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బట్టా విజయ్ గాంధీ, ఐదు గ్రామాల ప్రజల సమస్యలను రేణుకా చౌదరి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామాల పునర్విలీనంపై కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.సభలో పాల్గొన్న పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ డిమాండ్‌పై తమ మద్దతును వ్యక్తం చేస్తూ, త్వరలోనే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. భద్రాచలం ప్రాంత ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ప్రతి ఆదివారం జ్ఞానపురం పూల మాల వేయడం జరుగుతుంది

13 ఏప్రిల్ జనసముద్రం న్యూస్ సికింద్రాబాద్



తార్నాక చింతల్ బస్తులు గల భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ప్రతి ఆదివారం జ్ఞానపురం పూల మాల వేయడం జరుగుతుంది ఇది 249వారం బస్తీ పెద్దలు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలు నిజం చేయాలని యొక్క కార్యక్రమాన్ని యువత ముందుకు వచ్చిన ప్రతి వాడలో గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి గురించి చెప్పాలని యువత చదువుకొని ముసాగాలని భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూగ ముందుకు సాగాలని ఆర్థికంగా విద్యాపరంగా రాజకీయపరంగా ముందుకు రావాలని కోరడం జరిగింది దేశంలో రాష్ట్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విమర్శించుకోవాలని ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు కరుణ

# రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి: జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 13**

మహబూబాబాద్ జిల్లాస్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రాజా యూత్ అసోసియేషన్ సమాజ సేవలో ముందంజలో నిలుస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అసోసియేషన్ సభ్యులు సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో సహాయం అందిస్తున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలు, వృద్ధులకు రేషన్ మరియు కిరాణా సరుకులు తెచ్చుకునేందుకు ప్రత్యేక ట్రాన్స్పోర్టేషన్ సదుపాయం కల్పించడం విశేషం. అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం అందిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు. ఇస్లావత్ రవీందర్ అకాల మరణం అనంతరం వారి కుటుంబానికి రాజా యూత్ అసోసియేషన్ భరోసాగా నిలిచి సుమారు రూ.50,000 ఆర్థిక సహాయం అందించింది. అలాగే వారి 18 నెలల చిన్నారి భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ.25,000 ఫిక్స్ డిపాజిట్ చేయించడం అభినందనీయమైన చర్యగా నిలిచింది. ఇక బాధవత్ చరణ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సందర్భంలో, వారి కుటుంబానికి అండగా నిలిచి హాస్పిటల్ ఖర్చులను భరించడం ద్వారా అసోసియేషన్ మానవతా విలువలను చాటింది. ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా మూడు సంవత్సరాలుగా నిలిచిపోయిన హనుమాన్ దేవాలయ





పూజలను పునఃప్రారంభించి, ప్రతి మంగళవారం మరియు శనివారం పూజలు నిర్వహించేలా చర్యలు తీసుకుంది. పూజారి నియామకం ద్వారా ఆలయ సేవలను నిరంతరం కొనసాగిస్తోంది. గ్రామం/తండాలో ఐక్యత పెంపొందించడం, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, సమాజంలో బాధ్యతాయుత భావన పెంచడం వంటి కార్యక్రమాలను కూడా అసోసియేషన్ విజయవంతంగా నిర్వహిస్తోంది. మరణించిన కుటుంబాలకు పరామర్శ, అవసరమైన చోట సహాయం, మార్గదర్శకత్వం అందించడం వంటి మానవతా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. అదేవిధంగా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చట్టపరమైన విషయాల్లో సభ్యులకు సూచనలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "మన తండాలో ఉన్న మేధావులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలి. గవర్నమెంట్‌కు చెల్లించే పన్నుల్లో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగిస్తే తండా అభివృద్ధికి దోహదం అవుతుంది. ప్రతి ఒక్కరు తమ పుట్టిన నెలలో అయినా కొంత మొత్తాన్ని సమాజ సేవకు కేటాయించాలి" అని సూచించారు. అసోసియేషన్ కార్యకలాపాల్లో 100 శాతం పారదర్శకత పాటిస్తామని, ప్రతి రూపాయికి పూర్తి లెక్క ఉంటుందని వారు హామీ ఇచ్చారు. "సేవే మా లక్ష్యం. సమాజమే మా బలం" అనే నినాదంతో రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. అసోసియేషన్ నాయకత్వం:తేజవత్ సురేందర్ చీఫ్ అడ్వైసర్‌బానోత్ కృష్ణ చీఫ్ అడ్వైసర్‌తేజవత్ జిత్తు యూత్ ప్రెసిడెంట్‌బానోత్ వరుణ్ వైస్ ప్రెసిడెంట్‌బానోత్ విష్ణు యూత్ కోఆర్డినేటర్‌బానోత్ జితేంద్ర ప్రసాద్ జనరల్ సెక్రటరీఇస్లావత్ వీరేందర్ జాయింట్ సెక్రటరీనవీన్ ఆర్గనైజింగ్ సెక్రటరీరమేష్ ఇస్లావత్ ట్రెజరర్‌అడ్వైజర్స్:అజ్మీరా కృష్ణ, తేజవత్ నందుఇతరులు:ఇస్లావత్ నరేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ బానోత్ మనోహర్, బాధవత్ నరేష్ కల్చరల్ ఇంచార్జ్

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి,

- జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 13**

మహబూబాబాద్ జిల్లా లో
జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు.
సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని



వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హాజరు కాగా, వీడియో కాన్ఫరెన్స్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, సిపిఓ శ్రీనివాసరావు, ఎస్ఓ అశోక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణంలో భద్రతా నియమాలు తప్పనిసరి హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి

**చింతపల్లి, ఏప్రిల్ 13 : జన సముద్రం న్యూస్ ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని తీదేడు గ్రామ సర్పంచ్, గ్రామ భద్రత కమిటీ చైర్మన్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ భద్రత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం తమ భద్రతకే కాకుండా కుటుంబ సభ్యుల భవిష్యత్తుకూ అవసరమని తెలిపారు. యువత ప్రత్యేకంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ఇతరులకు



ఆదర్శంగా నిలవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో రహదారుల పరిస్థితి మెరుగుపర్చడం, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం, రాత్రి వేళల్లో వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాల్లో గ్రామస్తులు ముందుకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామ భద్రత కమిటీ సభ్యులు రోడ్డు భద్రతపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు మాదగోని కృష్ణ గౌడ్, సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి, గ్రామ పోలీస్ అధికారి విజయ్, ఉపాధ్యాయుడు శ్రీరాములు, ఆశా వర్కర్



గంటెల భాగ్యమ్మ, ఆర్ఎంపీ డాక్టర్ సందె శ్రీశైలం తదితరులతో పాటు గ్రామ పెద్దలు మర్రు రామారావు, తిరుమణి పాపయ్య, సిమర్ల శ్రీను యాదవ్, దాసరి ముత్తయ్య, రెడ్డి పరమేష్, ఇడమోని శ్రీను, వీరమల్ల వెంకటయ్య, వలమోని వెంకటయ్య, వలమోని యాదగిరి, శివర్ల రమేష్, శివర్ల రాములు, గుణమోని శ్రీను, పంబాల చెన్నయ్య, సందె దేవయ్య, శివర్ల నర్సింహా, బొడ్డు నర్సింహా, రాశిక మల్లయ్య, జక్కుల రాములు, వలమోని నర్సింహా, రాశిక రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల లో విద్యార్థుల వీడ్కోలు వేడుకలు,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 13,2026:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల లో సోమవారం రోజున డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు, ప్రథమ, ద్వితీయ, సంవత్సరం విద్యార్థులు, వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు, వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా హాజరయ్యారు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి చదువు పాఠశాలలో ప్రారంభమవుతుందని, పాఠశాల చదువు ముగిసిన, వెంటనే కళాశాలలో చేరడం జరుగుతుందని, ఇక్కడ కూడా వారు తమ యొక్క చదువును పూర్తి చేసిన వెంటనే కాలేజీని వీడడం జరుగుతుందని, కాబట్టి ఇది ఒక ప్రయాణం వంటిదని , ఇక్కడ నేర్చుకున్న చదువును జీవితంలో ఉన్నత స్థానంలో ఉండేందుకు ఉపయోగించుకోవాలని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు, పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, రాబోయే పరీక్షలు విద్యార్థులు సన్నద్ధంగా ఉండాలని, పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావాలని, కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇన్చార్జి డా. ఆర్. గోపాలకృష్ణ, డా. టి. గంగయ్య, డా. ఎస్. హరీష్ కుమార్, డా. ఏం. కుమారస్వామి, డా. కె. రాజయ్య, రసూల్, పాల్గొన్నారు

# చైల్డ్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం

**మహాబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్.13.**

మహాబూబాబాద్, జిల్లాలోని విద్యార్థులందరికీ రోడ్డు భద్రత మరియు సురక్షిత ప్రయాణానికి సంబంధించి అవగాహన కల్పించుట కొరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో మండల విద్యా శాఖధికారులు మరియు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల కు జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి జిల్లాలోని 18 మండలాల మండల విద్య శాఖ అధికారులు మరియు సుమారు 70 ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ పాఠశాలలు అన్నీ తప్పనిసరిగా స్కూల్ జోన్ అనే బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్కూల్ కి వచ్చే రోడ్డుపై డివైడర్స్ కానీ స్పీడ్ బంప్స్ గాని ఏర్పాటు చేయాలని, ఈనెల 15వ తారీఖున జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చైల్డ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి విద్యార్థులకు రోడ్



సేఫ్టీ అవగాహన కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల బస్సులు తగిన విధంగా ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని, పాఠశాలలో రకరకాల కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రూరల్ ఎస్సై అంజలి మాట్లాడుతూ విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులు అందరూ, మరియు పాఠశాలల సిబ్బంది అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అవగాహన కలగజేయాలని, విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించాలని వారిలో రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించాలని సూచించారు.
ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల బస్సులు తప్పనిసరిగా ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని బస్సులలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని పాఠశాలల్లో నిర్వహించే కార్యక్రమాలలో రవాణా శాఖ లేదా పోలీస్ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు.
జిల్లా సైన్స్ ఆఫీసర్ బి అప్పారావు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ కు సంబంధించిన డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించాలని వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని రోడ్ సేఫ్టీ డే రోజున రోడ్ సేఫ్టీ బ్లడ్ నిర్వహించాలని వినూత్న విధానంలో విద్యార్థులకు రోడ్డు మరియు భద్రత నియమాలు తెలియపరచాలని వాటికి సంబంధించిన పోస్టర్ కాంపిటీషన్స్ డ్రామా మరియు స్కిట్స్ నిర్వహించాలని తెలిపారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రహదారి భద్రతపై అవగాహన





**చింతపల్లి, ఏప్రిల్ 13: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి సీఐతో కలిసి చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి నసర్లపల్లి గ్రామ సభకు హాజరై గ్రామస్తులకు ట్రాఫిక్ నిబంధనలు వివరించారు. అలాగే గ్రామంలో రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేసి, ప్రజల్లో అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో వీపీఓలు (పూరాం) కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు రహదారి భద్రతపై సూచనలు అందించారు. అదేవిధంగా మదనపురం వద్ద నాగార్జునసాగర్--హైదరాబాద్ రహదారిపై అడ్డంగా ఉన్న పొదలు, చెట్లను తొలగించి రహదారి స్పష్టతను పెంచి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# ప్రతి ఒక్కరు రహదారి భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి,

**జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్లు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 13, 2026:**




వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్లు అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం భీమారం మండలం భీమారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అరవై అలైవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్లు , మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కొరకు రహదారులు నిర్మించిందని, ఈ క్రమంలో రహదారులపై కేజ్ వీల్స్ నడపకూడదని, నిబంధనలు ఉల్లంఘించి రహదారులకు దెబ్బతినేలా వాహనాలు నడిపినట్లైతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని



తెలిపారు. జాతీయ రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి, ఎంపీడీవో మధుసూదన్, డిప్యూటీ తహసిల్దార్ అంజమ్మ, ఎస్సై ఏ. రాజేందర్, ఎంఈఓ శ్రీనివాస్, పాల్గొన్నారు

# రోడ్డు భద్రత, కమిటీలు నియమాలపై "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99, రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ సభల నిర్వహణ.

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 13**

మహాబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ గ్రామంలో
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కోటగడ్డ గ్రామపంచాయతీలలో రోడ్డు సేఫ్టీ, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపడం, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ పిల్లలకు వాహనాలు



ఇవ్వకూడదు, రోడ్ల వెంబడి ముండ్ల కంపలు, తొలగించడం, గ్రామస్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం, ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, సర్పంచ్ అధ్యక్షతన గ్రామస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలను నియమించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల సీఐ రవీందర్ ఎస్ఐ తిరుపతి
గ్రామ సర్పంచ్ కాయం వరలక్ష్మి ఉపసర్పంచి మేడ శ్రీనివాస్ కార్యదర్శి బి.కవిత గ్రామ పాలకుల కాయం వెంకన్న ఖాయం జ్యోతి ఎర్రి పోతుల కుమార్ పసనాది శిరీష సిరిగద్దె. సందీప్ దొంతు పురుషోత్తం నల్లబెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# రాజస్థాన్‌కు షాక్ ఇచ్చిన సన్‌రైజర్స్

హైదరాబాద్: ఐపీఎల్ 2026లో వరుస విజయాలతో దూసుకుపోతున్న రాజస్థాన్ రాయల్స్‌కు సన్‌రైజర్స్ షాక్ ఇచ్చింది. సోమవారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌ను 57 పరుగుల తేడాతో మట్టికరిపించి ఓటమి రుచి చూపించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. డొనావన్ ఫెరీరా (69; 44 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (45; 32 బంతుల్లో 5 ఫోర్లు) పోరాడారు.ప్రఫుల్ హింగే (4/34), సకీబ్ హుస్సేన్ (4/24) చెరో నాలుగు వికెట్లు పడగొట్టి రాజస్థాన్ పతనాన్ని శాసించారు. ఎషాన్ మలింగకు రెండు వికెట్లు దక్కాయి.

### 9 పరుగులకే 5 వికెట్లు

లక్ష్యఛేదనలో రాజస్థాన్‌కు ఆరంభంలోనే వరుస షాక్‌లు తగిలాయి. ఈ మ్యాచ్‌తోనే ఐపీఎల్ అరంగేట్రం చేసిన ప్రఫుల్ హింగే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు పడగొట్టి ఆర్‌ఆర్‌ను కోలుకోలేని దెబ్బతీశాడు. అతడి ధాటికి వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్, ప్రిటోరియస్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరుకున్నారు. సాకీబ్ హుస్సేన్ వేసిన రెండో ఓవర్లో యశస్వి జైస్వాల్ (1)కూడా వెనుదిరిగాడు. మళ్లీ బంతి అందుకున్న ప్రఫుల్.. రియాన్ పరాగ్ (4)ని ఔట్ చేయడంతో రాజస్థాన్ 9 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. దీంతో ఆ జట్టు 50 పరుగులలోపే కుప్పకూలుతుందా? అనే అనుమానం కలిగింది. ఈ దశలో ఫెరీరా, జడేజా నిలకడగా బౌండరీలు బాది ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఈ జోడీ ఆరో వికెట్‌కు 72 బంతుల్లో 118 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. కానీ, స్వల్ప వ్యవధిలో వీరిద్దరూ పెవిలియన్ చేరడంతో రాజస్థాన్ ఆశలు ఆవిరయ్యాయి.

తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఆరంభంలో అభిషేక్ శర్మ (0) వికెట్‌ను కోల్పోనప్పటికీ భారీ స్కోరు చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్ (91; 44 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. క్లాసెన్ (40; 26 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) రాణించాడు. నితీశ్‌కుమార్ (28; 13 బంతుల్లో 4 సిక్స్‌లు) మెరిశాడు. హెడ్ (18) పరుగులు చేశాడు. ఆర్‌ఆర్ బౌలర్లలో ఆర్చర్ రెండు వికెట్లు, సందీప్ శర్మ, రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే చెరో వికెట్ తీశారు.

# అరెరే.. బూమ్.. బూమ్.. బుమ్రాకు ఏమైంది?

అతడి పేరు చెబితే బ్యాటర్లకు హడల్..
అతడు బంతి విసిరితే వికెట్లు ఢమాల్..
అతడి యార్కర్ ఆడటం అతిపెద్ద సవాల్
అతడు బౌన్సర్ వేస్తే.. ప్రత్యర్థుల దగ్గర నో ఆన్సర్..
మీకు ఈ పాటికే అర్థమై ఉంటుంది..
ఇదంతా బూమ్ బూమ్ బుమ్రా గురించి అని..
కానీ ప్రస్తుత ఐపీఎల్ సీజన్లో మాత్రం..
అతడు ఇప్పటి వరకు వికెట్ల ఖాతా తెరవలేదు..



టీమ్‌ఇండియా 'పేసు'గుర్రం జస్‌ప్రీత్ బుమ్రా .. ఎంతోకాలంగా ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సీజన్‌లో మాత్రం ఇప్పటి వరకు అతడు ఒక్కటంటే ఒక్క వికెట్ సైతం తీసుకోలేదు. పైగా పరుగులు ధారాళంగా ఇచ్చేస్తున్నాడు. ముంబయి ఇండియన్స్ ఇప్పటి వరకు నాలుగు మ్యాచులు ఆడింది. బుమ్రా ఐపీఎల్‌లో గత అయిదు ఇన్నింగ్స్‌లుగా వికెట్ తీసుకోలేదు. గత సీజన్‌లో అహ్మదాబాద్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా 40 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ సీజన్‌లో వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన పోరులో 35, అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 21, గువాహటిలో రాజస్థాన్ రాయల్స్ వేదికగా జరిగిన పోరులో (3 ఓవర్లు) 32, వాంఖడేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 35 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇలా మొత్తంగా బుమ్రా గత అయిదు ఇన్నింగ్స్‌ల్లో 19 ఓవర్లు బౌలింగ్ వేసి.. ఒక్క వికెట్ కూడా తీయకుండా 163 పరుగులు సమర్పించుకొన్నాడు.

### బుల్లోడు సైతం బాదేశాడు..

బుమ్రా బౌలింగ్‌లో పరుగుల సంగతి తర్వాత.. వికెట్ కాపాడుకోవడమే బ్యాటర్లకు గగనం! కానీ రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. బుమ్రా బౌలింగ్‌ను ఉతికి ఆరేశాడు. ఒకే ఓవర్లో ఏకంగా రెండు సిక్స్‌లు బాదాడు. దీంతో తమకు సైతం మరింత ధైర్యం వచ్చిందని జైస్వాల్ అన్నాడు.

### ఆర్సీబీతో జరిగిన మ్యాచులోనూ..

తాజాగా ఆదివారం ఆర్సీబీతో జరిగిన మ్యాచులోనూ బుమ్రా తేలిపోయాడు. బెంగళూరు జట్టు ఈ మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. బుమ్రా తన మార్క్ చూపించలేకపోయాడు. ప్రత్యర్థి జట్టుకు కళ్లెం వేయలేకపోయాడు. అయితే ఓవరాల్‌గా ఇతర ముంబయి బౌలర్లకన్నా.. బుమ్రానే తక్కువ పరుగులు సమర్పించుకున్నాడు.

ఆర్సీబీ దంచేసింది.. మెరిసిన సాల్ట్, పాటీదార్.. ముంబయిపై విజయం

వికెట్ల కోసం చూడకుండా..

తన అమ్ముల పొదిలోని ప్రధాన అస్త్రమైన యార్కర్లను అతడు సరిగా ఉపయోగించడం లేదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అతడు వికెట్లు పడగొట్టాలనే ఒత్తిడిలో ఎక్కువ పరుగులు సమర్పించుకుంటున్నాడని విశ్లేషిస్తున్నారు. అతడు వికెట్ల కోసం కాకుండా.. ప్రత్యర్థి బ్యాటర్లను పరుగులు చేయకుండా బంతులు సంధించడంపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

అయితే బుమ్రా బౌలింగ్‌లో ప్రభావం చూపలేకపోవడం, వికెట్లు తీయలేకపోవడం ముంబయి విజయావకాశాలను దెబ్బతీస్తోందని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ అశ్విన్ సైతం అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఇక నుంచైనా బుమ్రా పుంజుకోవాలని, ఎప్పటిలానే ప్రత్యర్థులను హడలెత్తించాలని అభిమానులు కోరుకుంటున్నారు.


# రాబోయే మ్యాచుల్లో ఏం చేస్తామంటే..: హార్దిక్ పాండ్య


ఐపీఎల్ 2026లో భాగంగా ఆదివారం వాంఖడే స్టేడియం వేదికగా ఆర్సీబీతో (=జదీ) జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 18 పరుగుల తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. దీనిపై ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య మాట్లాడాడు. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో తమ జట్టు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. అలాగే జట్టు కూర్పు గురించి ప్రస్తావించాడు.

"మేం త్వరత్వరగా వికెట్లు కోల్పోయాం. అలాగే బౌలింగ్‌లో ఎక్కువ పరుగులు సమర్పించుకున్నాం. ఈ విషయాల్లో మేం మెరుగవ్వాల్సి ఉంది. గత రెండు, మూడు మ్యాచుల్లోనూ మేం బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఆశించిన మేరకు రాణించలేకపోయాం" అని హార్దిక్ పాండ్య వివరించాడు.

రాబోయే మ్యాచుల్లో తమ జట్టులో మార్పులు ఉండే అవకాశముందని హింట్ ఇచ్చాడు. "ప్రస్తుతం మేం చాలా ఎంపికలను విశ్లేషించాల్సి ఉంది. తర్వాత జరగబోయే మ్యాచుల్లో తప్పకుండా జట్టు కూర్పులో మార్పులు చేసే అంశాన్ని పరిశీలిస్తాం. అలాగే పవర్‌ప్లేలో మరిన్ని ఎక్కువ పరుగులు సాధించాలి. నిన్నటి మ్యాచ్‌లో రూథర్‌ఫోర్డ్ పోరాటం జట్టుకు ఎంతో ఉపయోగపడింది. అతడు టీమ్‌కు అదనపు బలం" అని పాండ్య తెలిపాడు.

ఆర్సీబీతో మ్యాచ్‌లో రూథర్‌ఫోర్డ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ముఖ్యంగా సిక్స్‌లతో చెలరేగిపోయాడు. అతడు పోరాడినా ముంబయి ఇండియన్స్‌కు విజయం దక్కలేదు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ 240 పరుగులు చేసింది. ఛేదనలో ముంబయి జట్టు 222 రన్స్‌కే పరిమితమైంది.





జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం ,ఏప్రిల్,14,2026

# మార్క్‌ఫెడ్ మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరవు

గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్

మొక్కజొన్న పంటను మార్కెఫెడ్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మొక్కజొన్న పంటను గిట్టుబాటు ధర కు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి అని రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు గన్నవరం రైతు సంఘం ఆధ్వర్యంలో గన్నవరం ఎమ్మార్వో శివయ్యకు మిన్నత పత్రం అందజేశారు. మొక్కజొన్న పంట క్వింటాలకు రు 2400 ప్రభుత్వం ప్రకటించగా మధ్య దళారులు కుమ్మక్కై క్వింటాకు రు 1600నుండి 1700వరకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దళారుల నుండి మొక్కజొన్న రైతులను రక్షించి ప్రభుత్వమే మార్కెఫెడ్ ద్వారా ప్రభుత్వం



ప్రకటించిన ధరకు కొనుగోలు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఉమామహేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కట్టవరపు విజయరావు, చాగంటి పాటి వెంకటేశ్వరావు,వెంగళ రంగారావు, నాయుడు బాబు, నున్న శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఆక్వా చెరువు పరిమిషన్


## వత్తాసు పలుకుతున్న ఎలక్ట్రికల్ ఏఈ

నరసాపురం ఏప్రిల్ 13
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం ఎల్బిచర్ల మోడీ గ్రామంలో నివాసం ఉంటున్న కోయిలగడ్డ నాగలక్ష్మి (శైలజ ) భర్త నాగరాజుకి చెందిన పొలంలోంచి అదే గ్రామానికి చెందిన సర్వే నంబర్ 793 పై దేవిరెడ్డి కృష్ణమూర్తి అని పేరు మీద ఫిషర్ మాన్ ఆఫీస్ అధికారులను లంచాలకు లోబరిచి దొంగ సర్టిఫికెట్లు పుట్టించి రాయితికాని పొలంలో నర్సాపురం రూరల్ ఏఈ ఆధ్వర్యంలో కోయిలగడ్డ నాగలక్ష్మి (శైలజ ) కు చెందిన సర్వే నంబర్ 755 నువ్వు అనుకుని అసైన్డ్ భూములో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన కోయిలగడ్డ నాగలక్ష్మి (శైలజ) ఆరోపించారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారి అయిన నర్సాపురం రూరల్ సుధాకర్ మరియు డీఈ లకుపలుమార్లు విన్నవించుకున్న ఎటువంటి ఉపయోగం లేదని సదరు అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రియదర్శిని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సిటీ ఆఫీస్ గన్నవరం

గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్



గత 18 సంవత్సరాలనుండి పేద నిరుపేద లకు మేనేజ్మెంట్ హాస్టల్ చే గవర్నమెంట్ ఇచ్చే ఫీజులు తో నడుపుతూ అటనామస్ కాలేజీ కి ఎంతో మంది పేద విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక వసతి మరియు క్రమశిక్షనతో కూడిన విద్యను ఇస్తూ తమదైనా శైలితో నడుతున్న విద్య సంస్థలు కోర్స్ అవ్వగానే ఉద్యోగం తో అనేక కంపెనీ లతో కలిసి నడపబడుతున్న విద్యాసంస్థలు అని డాక్టర్ ఎన్ లక్ష్మి నారాయణ (విద్యాసంస్థల ప్రిన్సిపాల్) అన్నారు

తదుపరి డాక్టర్ ఎన్ సుజాత మాట్లాడుతూ చైర్మన్ శ్రీ చందు రామారావు మరియు శ్రీమతి చందు విజయలక్ష్మి గార్ల చే నడుపుతున్న విద్య సంస్థలు ఘన విజయం గా ముందుకు వెళ్తున్నాయి అనిమహిళా కళాశాల ప్రిన్సిపాల్ కొనియాడారు.

అడ్మిషన్స్ డైరెక్టర్ గా చిన్ని పెన్నాడా మాట్లాడుతూ

పేద పిల్లలు మంచిగా హాస్టల్ లో ఉండి తమ దైనా శైలిలో చదువు కుంటూ ఉద్యోగం తో బైటకు వెళ్ళాలి అంటే అతి తక్కువ ఫీజులు తో ప్రియదర్శిని కాలేజీ మీకు అందు బాటులో ఉంధి అని చిన్ని పెన్నాడా మాట్లాడారు



# ఒంటిమిట్ట సిఐ గా శ్రీహరి

## శుభాకాంక్షలు తెలిపిన ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు

ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 13:


ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శ్రీహరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. సిఐను ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఒంటిమిట్ట సీఐగా పనిచేసిన నరసింహ రాజు కడప తాలూకాకు బదిలీ అయ్యారు. సీఐ శ్రీహరి కడప ఎస్సీ ఎస్టీ సెల్ నుంచి ఒంటిమిట్టకు బదిలీ అయ్యారు

# రగులుతున్న గుడిసివారిపల్లె: దగ్ధమైన బైక్

జనసముద్రం న్యూస్, మదనపల్లి, 13 ఏప్రిల్ :-

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి మండలం, గుడిసి వారిపల్లెలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆదివారం పాత కక్షల నేపథ్యంలో రెండు వర్గాలు పరస్పర దారులు చేసుకుని ఒకరిపై మరొకరు బీకరంగా కత్తులు రాడ్లతో కొట్టుకోవడం తెలిసిందే. రెండు మార్గాల మధ్య గొడవలు తారా స్థాయికి చేరాయి.

దీంతో గ్రామములో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రత్యర్థుల ద్విచక్ర వాహణానికి నిప్పు పెట్టి తగలబెట్టడంతో గొడవలకు మరింత ఆద్యం




పోసినట్లయింది. తాలూకా పోలీసులు వెంటనే గుడిసి వారి పల్లెకు చేరుకున్నారు.

# మదనపల్లి, కోళ్ల బైలులో భయానక వాతావరణం

## పట్టపగలే ప్రహరీ ని కూల్చేసిన కిరాయిలు



జనసముద్రం న్యూస్, మదనపల్లి, 13 ఏప్రిల్ :-

అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం, కొల్లబైలులో రెండు వర్గాల మధ్య భూ వివాదం తారస్థాయికి చేరింది. ఆదివారం ఓ వర్గానికి చెందిన కిరాయి వ్యక్తులతో పట్టపగలే ఇంటి ప్రహరీ గోడను కూల్చి ఇంటిలో ఉన్న విలువైన వస్తువులను ధ్వంసం చేసినట్లు తెలిసింది. తీవ్ర కలకలం రేపిన ఘటనపై వివరాలు.. కోళ్ల బైలులో ఉంటున్న ఓ వ్యక్తికి చెందిన భూమిలోకి చొరబడేందుకు ప్రత్యర్థులు ఆయుధాలతో ఇంటి ఎత్తైన ప్రహరీని పార్లు గుణపాలుతో కూల్చేశారు.

# రమేష్ సహకారం మరువలేనిది ఎమ్మెల్యే బివి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 13 న్యూస్

ఎమ్మిగనూరు నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్రెడ్డి సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంజి చారిటీస్ చైర్మన్ మాచాని రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.. చేనేతలకు విచిత్ర విద్యుత్ పథకం సందర్భంగా, సమాజ సేవలో నిమగ్నమైన రమేష్ ను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.. చేనేతల అభివృద్ధికి, ప్రజాసేవకు మాచాని రమేష్ అందిస్తున్న సహకారం ఎప్పటికీ మరువలేనిదని ఎమ్మెల్యే పీవీ నాగేశ్వర్రెడ్డి కొనియాడారు...



# రాజుపాలెంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచిత పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంబించిన శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

## పేదల ఇళ్లల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

(రాజుపాలెం )(జన సముద్రం) (నాయక్)

గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "పీఎం సూర్య ఘర్:" పథకాన్ని సోమవారం స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ లాంఛనంగా ప్రారంభించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి రూ 1200 కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఉచితంగా వారి ఇంటి పైనే ఏర్పాటు చేసి అక్కడే విద్యుత్ ఉత్పత్తి అయ్యేవిధంగా చర్య తీసుకుంటున్నామన్నారు.

దీని ద్వారా వారికి విద్యుత్తు లభించడంతోపాటు భవిష్యత్తులో దాన్ని అమ్ముకునేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు.

అదేవిధంగా బీసీలు, ఓసీలకు సైతం సబ్సిడీపై ఈ పథకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు తగు



చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ పథకం కింద కోటి మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నాయన్నారు. లబ్ధిదారులు ఈ పథకానికి అర్హులుగా చేర్చి వారికి విడతల వారీగా సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గం లోని ప్రజలు ఈ పథకాన్ని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు.

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం ప్రతి పేద కుటుంబానికి ఉచిత విద్యుత్ అందించడం. ఈ పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 300 యూనిట్లవరకు కరెంట్ ఉచితంగా లభిస్తుంది. ". విద్యుత్ కోతలు, భారీ బిల్లుల నుంచి ఎస్సీ, ఎస్టీ సోదరులకు శాశ్వత విముక్తి కల్పించడమే లక్ష్యం" అని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న విద్యుత్ శాఖ అధికారులు లబ్ధిదారులుమరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నవభారత్ హై స్కూల్ వార్షికోత్సవం: విద్యా ప్రగతి నివేదికను సమర్పించిన ప్రిన్సిపల్ షేక్ జాకీర సుల్తానా










- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: విశ్రాంత న్యాయమూర్తి పి. జయబాబు
- ఘనంగా 24వ వార్షికోత్సవ వేడుకలు

గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్

ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ 24వ వార్షికోత్సవ వేడుకలు నిన్న సాయంత్రంఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత న్యాయమూర్తి పి. జయబాబు,అతిథులుగా విశ్రాంతప్రధానోపాధ్యాయులు కె. జగన్నాథం, మద్దాయిగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులుడి.భాస్కరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాకీర సుల్తానా వార్షిక నివేదికను సమర్పించారు. ఈ ఏడాది పాఠశాలలో నిర్వహించిన వివిధ విద్యా కార్యక్రమాలు, విద్యార్థులు సాధించిన విజయాలను ఆమె వివరించారు.ముఖ్యఅతిథి పి. జయబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పిల్లల ఆసక్తిని గుర్తించి వారిని ప్రోత్సహించాలని సూచించారు.

**విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె. జగన్నాథం మాట్లాడుతూ..**

తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలని, ముఖ్యంగా ఆండ్రాయిడ్ ఫోన్లకు వారిని దూరంగా ఉంచాలని కోరారు. ప్రతిరోజూ పిల్లలతో ముచ్చటించి పాఠశాల విశేషాలను అడిగి తెలుసుకోవాలని తెలిపారు.

**డి. భాస్కరరావు మాట్లాడుతూ..**

ఒక ఉత్తమ పాఠశాలకు ఉండాల్సిన అన్ని వసతులు నవభారత్ హై స్కూల్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ తమ పిల్లల హోం వర్క్ చెక్ చేయాలని, పాఠశాల యాజమాన్యంతో నిరంతరం సంప్రదిస్తూ పిల్లల చదువుపై చర్చించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు.

చదువులో, హాజరులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థిని పి. మాన్విత ప్రదర్శించిన క్లాసికల్ డాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామవరప్పాడులో 12వ రోజుకు చేరిన 'అమ్మ-నాన్న' మజ్జిగ పంపిణీ

విజయవాడ (రామవరప్పాడు):
జనసముద్రం ప్రతినిధి సురేష్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ పితృదేవోభవ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రామవరప్పాడులో నిర్వహిస్తున్న 'అమ్మ-నాన్న' మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవారంతో 12వ రోజుకు చేరుకుంది. స్వర్గీయ గుంటూరి రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త సత్యనారాయణ, కుమారుడు సాయికృష్ణ ఈ రోజు కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు.

ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం:

గూడవల్లి నరసింహారావుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు (నరసయ్య) హాజరై మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. అనంతరం ఆయన బాటసారులకు, ఆటో డ్రైవర్లకు మజ్జిగ అందజేశారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ జూలూరు నాగేశ్వరరావు, సెక్రటరీ ఆర్యన్ వుడత్తు నరేంద్ర పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు తమ్మన సుబ్బారావు, దాత గుంటూరి సాయికృష్ణ, కోట సత్యనారాయణ, కోట రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దాతలకు, సహకరించిన సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మదనపల్లె డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి. పావని..

- జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఎస్పీ.
- పట్టణ ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ గారి ఆదేశం.

జనసముద్రం న్యూస్, మదనపల్లె, ఏప్రిల్ 13:

మదనపల్లె పోలీస్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా బి.పావని సోమవారం బాధ్యతలు చేపట్టారు. 2023 వ బ్యాచ్ లో నేరుగా డీఎస్పీ గా ఎంపికైన ఆమెకు ఇదితొలి పోస్టింగ్. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆమె మదనపల్లి లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారికి పూలమొక్కను అందజేసి విధుల్లో చేరినట్లు నివేదించిన డీఎస్పీకి ఎస్పీ శుభాకాంక్షలు తెలుపుతూ, సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణపై



దిశానిర్దేశం చేశారు.

మదనపల్లె పట్టణంలో ప్రధాన సమస్యగా మారిన ట్రాఫిక్ రద్దీపై ఎస్పీ గారు ప్రత్యేకంగా చర్చించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అక్రమ పార్కింగ్, రహదారుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించి ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి కల్పించాలి.

డీఎస్పీగా తొలి బాధ్యతలే మదనపల్లె వంటి కీలక డివిజన్‌లో రావడం శుభపరిణామమని, శక్తివంచన లేకుండా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్, సైబర్ నేరాల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం గస్తీ పెంచాలని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. బాధితులు ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలు చెప్పుకునేలా సిబ్బంది పనితీరు ఉండాలని, తక్షణ న్యాయమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

అనంతరం డిఎస్పీ గారు జిల్లా అదనపు ఎస్పీ కూడా మర్యాదపూర్వకంగా కలిశారు.

**డీఎస్పీ మాట్లాడుతూ..**

తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు మదనపల్లె పట్టణ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా రాజీ పడబోనని ఆమె పేర్కొన్నారు.

# జమిన్దారీ భూముల్లో యదేచ్ఛగా చెరువుల తవ్వకాలు

## నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

మొగల్తూరు ఏప్రిల్ 13
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామం మాగలేరు సమీపంలో జమిందార్ భూములలో చెరువుల తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం లేదని స్థానికులు సోమవారం ఆరోపిస్తున్నారు ఎలాంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలతో భూగర్భ జలాలు అడుగంటి రీతిలో భూములను తవ్వుతూ చెరువులుగా రూపొందిస్తున్నారని వారు చెబుతున్నారు, ఈ అక్రమ తవ్వకాల వల్ల భూసార నష్టం భూగర్భ జలాల స్థాయిలో మార్పు లు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా



అధికారులు స్పందించి తగు చర్య తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## మదనపల్లె ఆర్ఓ కు పల్లవి అరెస్ట్ వారెంట్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 13 ఏప్రిల్ :-**
అన్నమయ్యజిల్లా బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి ప్రస్తుతం మదనపల్లె మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ (ఆర్ఓ ) జీవి.పల్లవి అరెస్ట్ కు హైకోర్టు ఈనెల 2న ఉత్తర్వు జారీ చేసింది. ఆమెను అరెస్ట్ చేసి ఈనెల 30న న్యాయస్థానం ముందు హజరుప ర్చాలని జిల్లా ఎస్పీని ఆదేశించింది. మున్సిపాలి టీలో ఒక వ్యక్తి ప్లాన్ అప్రూవల్ లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టారని, అక్రమంగా జరుగుతున్న ఈ పనిని కమిషనర్ అడ్డుకోలేదని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపారని పేర్కొంటూ రెడ్డెప్ప అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు నడుస్తుండగా విచారణ కోసం పల్లవిని ఆన్లైన్ లో హాజరు కావాలని తెలియజేసిన ప్పటికి ఆమె హజరు కాలేదని కోర్టు దృష్టికి వచ్చింది. దీన్ని కోర్టు ధిక్కారంగా భావిస్తూ ఆమెకు బెయిలబుల్ వారంట్ ను జారీ చేయాలని న్యాయ స్థానం ఆదేశించింది. ఈనెల 30 జరిగే తదుపరి విచారణ రోజు ఆమె కోర్టు ఎదుట హజరుకా వాలని ఆదేశించింది. ఈ వారెంట్ ను అమలు చేయాలని జిల్లా ఎస్పీకి కోర్టు ఆదేశాలను పంపారు. ఒకవేళ అరెస్ట్ చేస్తే రూ.10వేల బాండు, ఇద్దరి పూచికత్తుపై బెయిల్ ఇవ్వాలని న్యాయస్థానం సూచించింది. అలాగే ఈనెల 30న జరిగే కేసు వాయిదాకు హాజరవుతానని, ఆ తర్వాత కూడా కోర్టు ఆదేశించే వరకు హజరు వుతానని ఆమె ప్రమాణపత్రం ఇవ్వాలని ఆదే శాల్లో న్యాయస్థానం పేర్కొంది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు

**తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 13/జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం భారతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం కాటవరం గ్రామానికి చెందిన బొల్లి రాణి తన కుటుంబ సభ్యుల సర్టిఫికెట్లను అపరిచిత వ్యక్తులకు ఇవ్వవద్దని కోరుతూ అధికారులకు అర్జీ సమర్పించగా, సింగవరం ఇసుక ర్యాంపులో నిబంధనల ప్రకారం ఎంత లోతు వరకు ఇసుక తీయాలి మరియు యంత్రాల వినియోగంపై ఉన్న అనుమతుల వివరాలు తెలపాలని రఘుదేవపురానికి చెందిన సుంకర సతీష్ కుమార్ అర్జీ ద్వారా కోరినట్లు భారతి తెలిపారు.



## ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహణ ఎంపీడీఓ జి.డి.వి. ప్రసాద్.



**జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్.ఏప్రిల్ తేది 13**
అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుండి కొయ్యూరు ఎంపీడీఓ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్ )నిర్వహించబడుతుందని ఎంపీడీఓ జి.డి.వి. ప్రసాద్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు మరియు సమస్యలను స్వీకరించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.
మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు.

## కొత్త మాధవరం లో 8వ పోషణ పఖ్వాడా

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 13:**
ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం అంగన్ వాడి -2 వ వార్డు కేంద్రంలో పోష పక్వాన కార్యక్రమాన్ని సోమ వారం విర్వ హించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ సుగుణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 8వ పోషణ పఖ్వాడా (2026) ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు జరుగుతుందన్నారు .
ఈ కార్యక్రమం "మొదటి ఆరు సంవత్సరాలలో మెదడు అభివృద్ధిని పెంచడం అనే ముఖ్య అంశంపై దృష్టి సారిస్తుందన్నారు.,
6 సంవత్సరాల లోపు పిల్లల శారీరక, మానసిక వికాసం. గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించడం.అంగన్వాడీల ద్వారా "విద్యారంభ్" సర్టిఫికేట్ల పంపిణీ. స్థానిక ఆహార పదార్థాలు, మిల్లెట్ల (తృణధాన్యాలు) వినియోగంపై అవగాహన. పోషణ ట్రాకర్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.
పౌష్టికాహారం, అంగన్వాడీ సేవలపై అవగాహన




కల్పిస్తుందన్నారు.
పిల్లల యొక్క మెదడు 2 సంవత్సరాలలో 80%, అభివృద్ధి చెందుతుందని అన్నారు.పిల్లలను మెబైల్ ఫోన్లు టీవీలకు దూరంగా వుంచాలని, కుటుంబ సభ్యులతో ఎక్కువగా గడిపేలా చూడాలని వారు సూచించారు. బయట దొరికి జంక్ ఫుడ్, ఐస్ క్రీములు పెట్ట కుండా చూడాలన్నారు. ఇంట్లోనే వారికి చిరుతిళ్ళు తయారు చేసి పెట్టాలని తల్లులకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఆరోగ్య, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా నీటి వనరుల వినియోగం.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.13.**
ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకునే విధంగా వాటర్ బడ్జెట్ ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఎంపీడీఓ ఇమ్రాన్ సూచించారు. ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ అన్నారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో వాటర్ బడ్జెట్ అంశంపై ఎంపీడీఓ ఇమ్రాన్ ఆధ్వర్యంలో సమగ్ర సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాల వారీగా నీటి వినియోగంతో పాటు భూగర్భ జలాల స్థితి, వర్షపాతం ఆధారంగా నీటి లభ్యత, పంటల అవసరాలు వంటి అంశాలపై సమగ్రంగా సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా జాతీయ ఉపాధి హామి ద్వారా చేపట్టే పనులను నీటి సంరక్షణకు అనుగుణంగా ప్రణాళిక చేయాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువల పునరుద్ధరణ, వర్షపు నీటి నిల్వ వంటి చర్యలను ప్రాధాన్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా వాటర్ బడ్జెట్ సిద్ధం చేసి, భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ చర్యలపై సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం ద్వారా మండలంలో నీటి వనరుల సమర్థ వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ, మరియు స్థిరమైన వ్యవసాయ అభివద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ స్ఫూర్తి, ఏఈ తులసి, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యకర ఆహారాన్ని తీసుకోవాలి.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.13.**
పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా కౌతవరం అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యకరమైన ఆహారం ప్రాసెస్ ఫుడ్పై సోమవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నసీరున్నీసా ఆధ్వర్యంలో అవగాహనను చేపట్టారు. ఇంటి వంట ఆహారం ప్రాముఖ్యత ఫుడ్ డెమో చూపించి ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని సూపర్వైజర్ నసీరున్నీసా అన్నారు. పాలిష్ చేసిన బియ్యం కంటే జొన్నలు, రాగులు, సజ్జలు వంటి చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. పంచదార, ఉప్పు మరియు జంక్ ఫుడ్స్ ప్యాక్ చేసిన ఆహారం ఎక్కువగా తగ్గించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యకర్తలు మంగాయమ్మ, నాగమణి, రజిని, కుమారి, నాగ వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కందమామిడి జి టి డబ్ల్యూ స్కూల్ నందు ప్రపంచ మొక్కల అభినందన దినోత్సవం

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ తేది 13**
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ కందమామిడి జి టి డబ్ల్యూ బాలికల పాఠశాల నందు సోమవారం ఏప్రిల్ 13న ప్రపంచ మొక్కల అభినందన దినోత్సవం సందర్భముగా స్కూల్ నందు మొక్కలు నాటడం జరిగినది ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 13న జరుపుకుంటారు పర్యావరణ వ్యవస్థ మొక్కల ప్రాముఖ్యత వాటి వైవిధ్య మరియు మన దైనందిన జీవితంతో అవి పోషించే కీలక పాత్రనుగా గుర్తించడానికి ఈ రోజున జరుపుకుంటాము ఈ రోజున మొక్కల నాటడం తోట పని చేయటం ప్రకృతి నడక వంటి కార్యక్రమాల ద్వారా మొక్కల పట్ల మన ప్రేమను వ్యక్తపరచవచ్చును ఈరోజును మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన జీవనశైలిని గురించి అవగాహన పెరుగుతుంది మొక్కలు నాటుతూ పాఠశాల బాలికలతో చెబుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు



ఎ. వెంకటలక్ష్మి. ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఎ.సుశీల పి ఈ టి ఆర్. వెంకటలక్ష్మి (కళలు) ఆర్ట్సటిటిసి జనపరెడ్డి అప్పారావు వారు సమక్షంలో పాఠశాల పిల్లలకు అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటడం జరిగినది ఇదే సందర్భంలో కందమామిడి జి టి డబ్ల్యూ పాఠశాల సిబ్బంది టీచింగ్ స్టాఫ్ తో కలిపి 30 మంది పాఠశాల వర్కర్స్ 5గురు ఈ పాఠశాల నందు సిబ్బంది ఉన్నారు పాఠశాలలో సిబ్బందికి ఎవరికైనా పుట్టినరోజు జరుపుకునేటప్పుడు ఇదే స్కూలు నందు ఒక మొక్క తీసుకువచ్చి నాటే కార్యక్రమం జరుగుతుంది చిన్న చిన్న పూల మొక్కలు మరియు పండ్ల మొక్కలు నాటటం జరుగుతుంది ఇలా నాటడం వలన మన పుట్టినరోజు ఆనందంతో వ్యక్తం చేసినట్టు అది స్కూల్లో పనిచేసేంతవరకు ఆనందంగా ఉంటుందని పాఠశాల ఉపాధ్యాయులు చెప్పుకొచ్చారు ఇదే ఇలా మన ఏజెన్సీ లో ఉన్న అన్ని స్కూళ్లలో ఉపాధ్యాయులు పుట్టినరోజున కార్యక్రమం చేస్తే ఇలాంటి రోజున మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన జీవనశైలిని గుర్తించే అవగాహన పెరుగుతుంది. ఈ దినోత్సవం1999 న పర్యావరణ ఉద్యమ సమయంలో ఉద్భవించింది అదే సందర్భముగా ఇలా చిన్నచిన్న మొక్కలు నాటే కార్యక్రమం చేస్తే బాగుంటుందని జనపరెడ్డి అప్పారావు వారు ఓ పత్రిక ప్రకటనలో తెలియపరచారు

## అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో
## ఎస్సీ,ఎస్టీ,బీసీ. బాల బాలికల సంక్షేమ హాస్టల్స్ గురించి వినతి పత్రం

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ తేది 13**
జనతా వారిధి కన్వీనర్ మినుముల గోపాల పాత్రుడు మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డొంబ్రు నాయుడు బీజేపీ జిల్లా కార్యదర్శి రామ్ చందర్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు లైకోన్, మౌనిక జిల్లా కార్యదర్శి కొండబాబు. మత్స్య కొండబాబు. అరకు బీజేపీ మండల అధ్యక్షులు పాంగి మురళి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం సమర్పించడం జరిగిందిలి: ాజ, ాా, దీజ బాల బాలికల సంక్షేమ వసతి గృహాలలో సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి.
(ఈ వేసవి కాలం వసతి గృహాల సంస్కరణ కాలంగా పరిగనించండి)
భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "జనతా వారధి" కార్యక్రమం ద్వారా ప్రతి వారం గ్రామాలు, పట్టణాలు సందర్శిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి తక్షణ



పరిష్కారానికి కృషి చేస్తున్నది. మరియు ప్రజల ఆశలు, ఆవేదనలు, అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం కార్యకర్తలు బాధ్యతగా భావిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల రాష్ట్రంలోని ాజ, ాా, దీజ బాల బాలికల సంక్షేమ వసతి గృహాలను సందర్శించడం జరిగింది. మెట్రిక్ మరియు పోస్ట్-మెట్రిక్ హాస్టల్స్ పరిశీలనలో భాగంగా విద్యార్థులతో, వార్డెన్లతో, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు, అనుభవాలు తెలుసుకోవడం జరిగింది. ముందుగా, ఇటీవల ప్రభుత్వం తీసుకున్న కొన్ని సానుకూల చర్యలను అభినందిస్తున్నాము. డైట్ బిల్లుల చెల్లింపులో వేగం పెరగడం, కాస్మోటిక్ అలవెన్సుల విడుదల, ఆహార నాణ్యతలో మెరుగుదల వంటి మార్పులు విద్యార్థుల్లో కొంత భరోసా కలిగించాయి. దీనికి రాష్ట్ర ప్రభుత్వానికి మా ధన్యవాదాలు.
అయితే, క్రింది స్థాయిలో ఇంకా అనేక సమస్యలు కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వం ఐదేండ్లు సంక్షేమ హాస్టల్స్ ను విస్మరించింది. వారి నిర్లక్ష్యం ఇంకా వెంటాడుతుంది. కొన్ని హాస్టల్స్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పరిస్థితులు మనసును కలచివేస్తున్నాయి
చాలా చోట్ల భవనాలు పాడై ప్రమాదకరంగా ఉండడం, తగిన శుభ్రత లేకపోవడం, తాగునీటి కొరత, సరైన పోషకాహారం అందకపోవడం, వైద్య సదుపాయాల లోపం, విద్యా సహాయం లేకపోవడం వంటి సమస్యలు స్పష్టంగా గమనించాము. కొన్ని సందర్భాల్లో పిల్లలు తమ సమస్యలను చెప్పడానికి కూడా భయపడుతున్న పరిస్థితి కనిపించింది ఇది అత్యంత ఆందోళనకరం.

## అంబేద్కర్ జయంతి నీ ఘనంగా నిర్వహించండి :-అక్కయ్య బుట్టి

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 13**
భారత రాజ్యాంగ నిర్మాత ,దళితుల అద్వైత్య మేధావి , ప్రపంచ మేధావి జన్మదినం సందర్భంగా నేడు అంబేద్కర్ వాదులు రాజ్యాంగ పరిరక్షకులు ప్రజలందరూ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కయ్య బుట్టి కోరారు. అంబేద్కర్ జాతి వ్యత్యాసాలకు వ్యతిరేకంగా జీవితకాలం పోరాటం చేశారని , నేడు మనం అనుభవిస్తున్న పౌర హక్కులకు భారత రాజ్యాంగం మూలం అని తెలిపారు.
లివిద్య , సమానత్వం, సామాజిక న్యాయం
అంబేద్కర్ ఎల్లప్పుడూ " విద్యను మీ ఆయుధంగా చేసుకోండి " అని ప్రబోధించినట్లు తెలిపారు. విద్య



లేకుంటే సమానత్వం కాదు , సమానత్వం లేకుంటే స్వేచ్ఛ కాదు , సామాజిక సమానత్వం లేకపోతే స్వాతంత్ర్యానికి అర్థం లేదని తెలిపారు.
దళితులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయండి
**దళితుల రాజ్యాధికారం అంటే కేవలం పదవులు ఓటు హక్కు మాత్రమే కాదు:**
చట్టాలను రూపొందించే సామర్థ్యం , సామాజిక ప్రమాణాలను నిర్ణయించగల శక్తి , పరిపాలనలో ప్రత్యక్ష పనితీరు కలిగి ఉండటం .
అందుకే దళితులకు విద్య, న్యాయ, ఆర్థిక సామర్థ్యాలు ద్వారా రాజకీయ అవకాశాలను పొంది రాజ్యాధికార దిశగా అడుగులు వేయటం ద్వారా దళితుల జీవనం, స్వేచ్ఛ, గౌరవం పొందవచ్చని తెలిపారు.
తెలుగు రాష్ట్రాలలోని దళితులు అందరూ వారి రాజకీయ పార్టీల్లో ఉన్నత స్థానాల్లో ఉండి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కోరారు.

## గ్రామస్తులతో సమావేశమైన ప్రత్యేక అధికారి

**తూర్పుగోదావరి/సీతానగరం/**
**ఏప్రియల్ 13/జనసముద్రం న్యూస్ :**
మండలంలోని ఇనుగంటివారిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి అయిన డిప్యూటీ ఎంపీడీవో ఎంవి రెడ్డి గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం, నీటి సమస్యలు లేకుండా చూడడం జరుగుతుందని, అలాగే ఏదైనా సమస్య ఉన్న ఎడల నేరుగా సంప్రదించవచ్చునని ఆయన గ్రామ ప్రజలకు తెలిపారు. అనంతరం గ్రామస్తులు రెడ్డికి చిరు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొండాటి వీర వెంకట



సత్యనారాయణ, గెద్దం రామారావు, కొండాటి సుబ్బారావు, నీటి సంఘం సభ్యులు కొండాటి వీర వెంకట సత్యనారాయణ, జనసేన శివ పెంటపాటి, పద్మనాభని లక్ష్మీ మణికంఠ, పిఎసిఎస్ డైరెక్టర్ దార్ల



వీరబ్రహ్మం, చిక్కాల నాగదేవి వరప్రసాద్, దూళ్ళ అనిల్, వరద వంశీ, పంచాయతీ కార్యదర్శి సురేఖ, మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పచ్చ జెండాతో ప్రారంభమైన ట్రై సైకిల్స్, డస్ట్ బిన్ల పంపిణీ
## పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకం- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**అర్ధవీడు ఏప్రిల్ 13 (జన సముద్రం న్యూస్)**
స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో అర్ధవీడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ట్రై సైకిల్స్, డస్ట్ బిన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పచ్చ జెండా ఊపి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. అర్ధవీడు మండలానికి 17 రిక్షాలు కేటాయించినట్లు వెల్లడించారు.
గ్రీన్ అంబాసిడర్లు తమకు నిర్దేశించిన విధంగా ప్రతి



ఒక్కరూ సుమారు 250 గృహాల నుంచి చెత్త సేకరణ చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.
ట్రై సైకిల్స్, డస్ట్ బిన్ల పంపిణీతో చెత్త సేకరణ వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని, గ్రామాలు, పట్టణాలు



శుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఏలక్కీరెడ్డిపల్లి లో జరుగుతున్న సామాజిక సమర సత మూర్ధుల జయంతి ఉత్సవ సభను జయప్రదం చేయండి

## ముఖ్యఅతిథిగా మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 13**

మంగళవారం లక్కీరెడ్డిపల్లిలోని మండల పరిషత్ సభా భవనం నందు జై భీమ్ సేవ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సామజిక సమర సత మూర్ధుల జయంతి ఉత్సవ సభను నిర్వహిస్తున్నాము. ఈ సభ గౌరవనీయులు లక్క్రెడిపల్లి మండలం తహసీల్దార్ శ్రీ క్రాంతి కుమార్ అధ్యక్షతన జరుగును ఈ సభకు ముఖ్య అతిథులుగా గౌరవనీయులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజక వర్గం టిడిపి నాయకులు లక్కీరెడ్డిపల్లి మండలశీ టిడిపి అధ్యక్షులు యనమల



మధన మోహన్ లక్కీరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎం డి షఫీనాయక్ టీ చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఇండస్ట్రియల్ జోనల్ చైర్మన్, గౌరవనీయులు రెడ్డయ్య యాదవ్ రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్, సీఐ కృష్ణం రాజు నాయక్,, ఎంఈఓ చక్రీనాయక్ ఎంపీడీవో,రెడ్డయ్య , ఎస్సై శోభ లక్కీరెడ్డి పల్లి కోర్లకుంట కృష్ణయ్య బిజెపి సీనియర్ నాయకులు,ఈ సభ యందు పాల్గొను చున్నారు.

కావున ఈ కార్యక్రమం లో మండలం లోని అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకు అతీతంగా ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు సభను జయప్రదం చేసి అనంతరం మధ్యాహ్నం 1.00 గంట సమయానికి సామూహిక భోజనాలలో పాల్గొనివిజయవంతంచేయవలసిందిగాకోరుతున్నాం.

# ఆలాపన సినీ ఆర్కెస్ట్రా ఉదయం 9 గంటల నుండి అవార్డుల ప్రధానం

## 10 గంటలనుండి జీవనజ్యోతి ఆనంద ని లయం

**తిరుపతి,జనసముద్రం ఏప్రిల్ 14**

తిరుపతి జిల్లాలోని రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ రాంజీ అంబేద్కర్ జయంతి మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం వార్షికోత్సవం మరియు సినీ నటులు, మాజీ చిత్తూరు జిల్లా పార్లమెంటు సభ్యులు, మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి క్లాస్మేట్, క్లాస్ మెంట్, డాక్టర్ నార మల్లి. శివప్రసాద్ వారి జ్ఞాపకార్థం గుర్తుగా వారి అల్లుడు కళాశ్రీ,, కళా రత్న, పంతగాని నరసింహా ప్రసాద్ వారి చేతుల మీదుగా డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి ఫోటోకు పూలమాలతో నివాళులు అర్పించి కొబ్బరికాయ కొట్టి ఆలాపన సినీ ఆర్కెస్ట్రా వారి నృత్యాలను, గీతాలను సంగీతాలను, ప్రత్యేక డాన్స్ మరియు ఆర్కెస్ట్రావాలి పాటలు కచేరి తిలకించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి గురించి ప్రసంగించి అనంతరం అవార్డు గ్రహీతలు అందరికీ వారి చేతుల మీదుగా నేషనల్ సేవా పురస్కార అవార్డులు ప్రధానం చేస్తారని ఉమ్మడి సేవా ట్రస్టుల నేషనల్ గౌరవ అధ్యక్షులు మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ ఎదల్ల అరుణారెడ్డి తెలిపారు

ఈ కార్యక్రమం అవార్డుల ప్రధానం ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవుతుందని అవార్డు గ్రహీతలు 10:00 గంటల కి జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రాంగణం చేరుకోవాలని ప్రత్యేకంగా తెలిపారు




# భార్యను హత్య చేసి వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 13/జనసముద్రం న్యూస్ :**

రఘుదేవపురం గ్రామంలోని చింతాలమ్మ తల్లి గుడి సమీపంలో ఒక వృద్ధ దంపతుల కథ విషాదాంతమైంది. ఆర్థిక ఇబ్బందులు తాళలేక కోట నూకయ్య (75) అనే వృద్ధుడు తన భార్య సుబ్బలక్ష్మి (70) గొంతు కోసి హత్య చేసి, అనంతరం తాను కూడా ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికుల కథనం ప్రకారం గత నెలలో నూకయ్య కుమారుడు అనారోగ్యంతో మరణించాడు.

దీంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. తన కోడలిని, మనవరాళ్లను పోషించలేమన్న బెంగతో దంపతులిద్దరూ ఆత్మహత్యకు నిర్ణయించుకుని ఉండవచ్చని భావిస్తున్నారు.



ఈ క్రమంలోనే నూకయ్య తన భార్య గొంతు కోసి చంపి, తాను కూడా ఆత్మహత్యకు యత్నించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి, ఎస్ఐ వినయ్ ప్రతాప్ దర్యాప్తు చేపట్టారు.



తీవ్రంగాగాయపడిననూకయ్యనురాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగాఉంది.సుబ్బలక్ష్మిమృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, పోలీసులుకేసు నమోదు చేశారు.

# సురక్షిత ప్రయాణంతో... ప్రమాదాలు దూరం

## - ఏసీపీ సదానందం

**జనసముద్రం న్యూస్ కోహెడ**
**ఏప్రిల్ 13: (కోహెడ ప్రసాదరావు)**

సురక్షిత ప్రయాణముతో ప్రయాణాలు దూరం అవుతాయని ఏసీబీ సదానందం అన్నారు.

సిద్దిపేట జిల్లాకోహెడ మండల పరిధి లోని గ్రామాలలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం కోహెడ మండలం బస్వాపూర్ లో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎసిపి యస్ సదానందం, హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ , పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి వాహనం పై బయలుదేరి పని ముగించుకుని మరల తిరిగి ఎలా అయినా కాదు... ప్రాణాలతో ఇంటికి సురక్షితంగా చేరుకోవాలి" అన్న లక్ష్యంతో ప్రయాణించాలని అన్నారు. ఇటీవల జరిగిన పలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమేనని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని చెప్పారు.

వాహనదారులు తమ భద్రత కోసం, తమ కుటుంబాల కోసమే ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. పోలీసులు సేకరించిన ప్రమాదాల వివరాలను విశ్లేషించగా, ఎక్కువ ప్రమాదాలకు వాహనదారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని వెల్లడైంది అన్నారు. కారు, లారీ, బైక్, ట్రాక్టర్ డ్రైవర్లు సైతం ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు

చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ,యువత విద్యపై దృష్టి






పెట్టి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కుటుంబాలఅభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యమైన డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలను కోల్పోయి గాయాలపాలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు.ముఖ్యంగా ట్రాక్టర్లలో భారీ శబ్దంతో సంగీతం పెట్టడం వల్ల హారన్ వినిపించకపోవడం, బైక్ పై వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించకపోవడం వంటి అంశాలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని హెచ్చరించారు.

కోహెడ యస్.ఐ పి అభిలాష్ మాట్లాడుతూ, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రజల సహకారం లేకుండా పోలీసుల ప్రయత్నాలు ఫలించవు. అందరూ కలిసి పనిచేస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు యువత అందరితో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, మిగతా వారితో పాటించేలా చేస్తామని ప్రమాద రైతు ప్రాంతంగా ఏర్పాటుకు తమ వంతు కృషి తప్పక చేస్తామని ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.

కోహెడలో.. సిద్దిపేట జిల్లా కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత, పాలకవర్గం, కార్యదర్శి సురేందర్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభ లో రోడ్డు భద్రత గురించి ప్రజలల్లో అవగాహన కల్పించి కమిటీ ని ఏర్పాటు చెయ్యడం జరిగింది.అలాగే గ్రామ అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలు మరియు సమస్యలు పరిష్కరించుటకు తీర్మానం చెయ్యడం జరిగింది.. ఈ కార్యక్రమం లో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,అన్ని కులసంఘాల పెద్దమనుషులు, అంగన్వాడీ టీచర్ లు, ఆశవర్కర్ల,ముఖ్య అతిథి గా ఎస్.ఐ అభిలాష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇనుగంటివారిపేటలో వైద్య సేవలు

**తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 13/జనసముద్రం న్యూస్ :**

మండలంలోని ఇనుగంటివారిపేట గ్రామంలో విలేజ్ క్లినిక్ నందు సోమవారం డాక్టర్ యేసు రాణి ఆధ్వర్యంలో 104 వాహనం వైద్య సేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా యేసురాణి మాట్లాడుతూ మొత్తం 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, చికిత్స పొందిన వారిలో ముగ్గురు గర్భిణీ స్త్రీలు ఉండగా, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి & సి హెచ్ ఓ జి కృష్ణవేణి ఆకాశపు, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆశా వర్కర్లు మణికుమారి, పుష్పరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి నగర పంచాయతీని సందర్శించిన ఆర్ డి ఎం ఏ.







**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 13**

ఏలూరు జిల్లా చింతలపూడి నగర పంచాయతీని రాజమండ్రి ఆర్ డి ఎంఏ సిహెచ్. నాగ నరసింహారావు సందర్శించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా చింతలపూడి నగర పంచాయతీని సందర్శించినట్లు కమిషనర్ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, కాలువల నిర్వహణ, చెత్త వేరు చేయుట,చెత్త ఇంటింటి సేకరణ మొదలగు అంశాలను పరిశీలన చేశారని, పారిశుద్ధ్య ప్రమాణాలనుస మరింత మెరుగుపరచాలని సూచించినట్లు కమిషనర్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో మంచి ర్యాంకులు సాధించేలాగున సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ రాంబాబు, మునిసిపల్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు ప్రత్యేక గ్రామసభలు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 13/జనసముద్రం న్యూస్ :**

మండలంలో మూడు రోజులు పాటు ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం భారతి ఓ ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశానుసారం ప్రత్యేక గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు సింగవరం, కూనవరం, బొబ్బిలంక, సీతానగరం, వంగలపూడి, చిన్న కొండేపూడి, మలకలంక, జాలిముడి, ముగ్గుళ్ళ, వెదుళ్ళపల్లి, రఘుదేవపురం,ఇనుగంటివారిపేట మొత్తం 12 గ్రామ పంచాయతీల నందు నిర్వహించడం జరుగుతుందని, అలాగే 15వ తేదీన ఉండేశ్వరపురం, నాగంపల్లి, మిర్తిపాడు, నల్గొండ, మునికూడలి, కాటవరం, పురుషోత్తపట్నం ఏడు గ్రామ పంచాయతీల నందు నిర్వహించడం జరుగుతుందని, 16వ తేదీన చీపురుపల్లి, రాపాక రెండు గ్రామపంచాయతీ నందు ఈ ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో భారతి తెలిపారు.

# రమేష్ సహకారం మరువలేనిది ఎమ్మెల్యే బివి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 13 న్యూస్**

ఎమ్మిగనూరు నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్రెడ్డి సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంజి చారిటీస్ చైర్మన్ మాచాని రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.. చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం సందర్భంగా, సమాజ సేవలో నిమగ్నమైన రమేష్ ను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.. చేనేతల అభివృద్ధికి, ప్రజాసేవకు మాచాని రమేష్ అందిస్తున్న సహకారం ఎప్పటికీ మరువలేనిదని ఎమ్మెల్యే పీవీ నాగేశ్వర్రెడ్డి కొనియాడారు...



ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి,, చంద్రశేఖర్ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు,, ప్రముఖ పారిశ్రామికవేత్త మచాని రమేష్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ఈనెల 15వ నెల్లూరు జిల్లాలో పర్యటన

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు ఏప్రిల్ 13 జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఆర్‌టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 15వ తేదీన నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని వి.పి.ఆర్ కన్వెన్షన్స్‌కు చేరుకుంటారు. అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొంటారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రకటనలో తెలిపారు.



# ఎం.పీ.డీ.వో.కార్యాలయంలో పోషణ పక్వాడా కార్యక్రమం




**మొగల్తూరు ఏప్రిల్ 13 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మొగల్తూరు మండల పరిషత్ కార్యాలయం నందు సీడీపీఓ బి ఊర్మిళ ఆదేశాల ప్రకారం.పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యమైన ఆహారం ప్రాముఖ్యత మరియు ప్రాసెస్డ్ ఫుడ్స్ పై అవగాహన కార్యక్రమం సోమవారం మొగల్తూర్ ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి, తాసిల్దార్ కే రాజు కిషోర్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ అరటకట్ల వెంకటేశ్వరరావు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇంటి వంట తయారీ ఆహారం యొక్క ప్రాముఖ్యత 0-3,3-6 పిల్లల బ్రెయిన్ డవలప్మెంట్, తల్లితండ్రులు మరియు కుటుంబ సభ్యులు,సమాజం యొక్క పాత్ర గురించి, పిల్లలకి స్క్రీనింగ్ టైమ్ తగ్గించుట గురించి అవగాహన కల్పించి పౌష్టికహారం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమం నందు ఐ.సి.డి.ఎస్.సూపర్వైజర్ పి. విజయ కుమారి, ఎం. శ్రీదేవి, మండల సాయి ప్రజా సమస్యల వేదిక అధికారులు పాల్గొన్నారు.

# గో సంరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలి విహెచ్‌పీ వినతి
## ఆర్‌డీఓ, డీఎస్పీలకు వినతి పత్రం అందజేసిన నాయకులు

**చింతపల్లి ఏప్రిల్ 13**
**(జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**





విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా గో రక్షక్ ప్రముఖ్ గుర్రం వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం చింతపల్లి మండలం గోసంరక్షకుల బృందంతో కలిసి దేవరకొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డీఓ)కి మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) కి గో సంరక్షణకు సంబంధించిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుర్రం వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో గో సంరక్షణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. అక్రమంగా జరుగుతున్న గోవుల రవాణా, వధలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందుకు సంబంధిత శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డీఓ, డీఎస్పీలను కోరారు. గోమాత రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజంలో ప్రతి వర్గం ఈ దిశగా ముందుకు రావాలని కోరారు. అదేవిధంగాగ్రామీణ ప్రాంతాల్లో గో సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, గోశాలల అభివృద్ధికి సహకరించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోరక్ష ప్రముఖ్ గుర్రం వెంకటరమణ, గుమ్మడవెల్లి సత్యనారాయణ, కుర్మేడు మాజీ ఎంపీటీసీ శ్వేత శ్రీశైలం గౌడ్, బాణావత్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి:- డిండి ఎస్సై బాలకృష్ణ

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 13: డిండి :-**






రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు, ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని,అందుకోసం రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై బాలకృష్ణ పిలుపునిచ్చారు.

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని చెరుకుపల్లి,కందుకూర్ తవక్లాపూర్ గ్రామాలలో సోమవారం డిండి ఎస్సై బాలకృష్ణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన "అరైవ్-అలైవ్" కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగింది.

**ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ**

వాహనదారులు ఇంటి నుండి బయలుదేరి క్షేమంగా తిరిగి ఇంటికి చేరడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు.

గ్రామస్థాయిలో రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు గ్రామ సర్పంచ్ లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొంటూ,

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. అధిక వేగం,ఓవర్‌లోడ్,ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘన వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అన్ని గ్రామాలలో వీపిఓ లు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్సై బాలకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు.




# నేత్ర పర్వంగా శ్రీనివాసుని గ్రామోత్సవం.



**జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 13**
**ఏలూరు జిల్లా ,ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఉపాలయమైన లక్ష్మీపురం శ్రీ వెంకటేశ్వర సంతాన గోపాల జగన్నాథ స్వామి వారి వార్షిక కల్యాణోత్సవములు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి అందులో భాగంగా సోమవారం స్వామివారి గ్రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది.

ముందుగా ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లను గరుడ వాహనంపై కొలువు దీర్చి విశేష పుష్పలంకారాలు చేసి విశేష పూజలు నిర్వహించారు.

అనంతరం స్వామికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. తిమ్మాపురం గ్రామ పురవీధుల్లో స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది.

# విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా
## జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల, ఐఏఎస్

**నెల్లూరు, ఏప్రిల్ 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి**



నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, అధ్యక్షతన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమైన సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం కుసుమ్ పథకం పురోగతిపై సమగ్రంగా చర్చించారు.

జిల్లాలో ఈ పథకం అమలుకు సంబంధించి మొత్తం 437 ఎకరాల భూమిని గుర్తించామని, అందులో 215 ఎకరాల భూమి ఇప్పటికే స్వాధీనం చేసుకోవడం పూర్తయిందని, అలాగే మిగిలిన భూమిలో 22 ఎకరాలను అతి త్వరలోనే స్వాధీనం చేసుకునే ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారు.

ఈ భూములపై సోలార్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి, జిల్లాలోని వ్యవసాయ వినియోగదారులకు పగటి సమయంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం ఈ పథక ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

అలాగే, ఈ భూములపై ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్తును జిల్లాలోని అన్ని విద్యుత్ డివిజన్లకు పంపిణీ చేసి, వ్యవసాయ రంగానికి స్థిరమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పథకం అమలులో ఎటువంటి ఆలస్యం లేకుండా, సమయపాలనతో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలచంద్ర , ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాను నాయక్ , కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బెనర్జీ , నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ , గూడూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేంద్ర రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్ తిరుపతయ్య ,నెడ్ క్యాబ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ రామలింగయ్య అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ శ్రీనివాసులు




**అమడుగురు జన సముద్రం న్యూస్ 13.4.2026**

ఆమడగూరు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను సోమవారం సీఐ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, ఎఫ్ఐఆర్ పుస్తకాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, సిబ్బంది హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించారు.

అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, కేసుల విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ పాల్గొన్నారు




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram